Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 11 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 27 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...


గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నా..

**అంతరిక్షం నుంచి శుభాన్షు శుక్లా సందేశం**

న్యూఢిల్లీ: భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా రోదసి ప్రయాణం విజయవంతంగా ప్రారంభమైంది. ఫ్లోరిడాలోని కెన్నెడీ స్పేస్ సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12.01 గంటలకు ప్రయోగించిన స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ నిప్పులు చిమ్ముతూ విజయవంతంగా రోదసిలోకి దూసుకెళ్లింది. ఈ సందర్భంగా అంతరిక్షం నుంచి శుభాన్షు ఓ సందేశం పంపారు. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని ఆస్వాదిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం తాను జీరో గ్రావరిరటీకి అలవాటు పడుతున్నట్లు చెప్పారు. 'అందరికీ నమస్కారం.. తోటి వ్యోమగాములతో ఇక్కడ ఉండటం చాలా సంతోషంగా ఉంది. వావ్.. ఇది ఎంత అద్భుతమైన ప్రయాణం. ఈ ప్రయాణంలో ప్రతిక్షణాన్ని నిజంగా ఆస్వాదిస్తున్నాను. ఇప్పుడిప్పుడే నడవడం నేర్చుకునే చిన్నారిలా.. జీరో గ్రావిటీకి అలవాటు పడుతున్నాను. ఎలా కదలాలో, నన్ను నేను ఎలా నియంత్రించుకోవా, ఎలా తినాలో తెలుసుకుంటున్నా' అంటూ శుభాన్షు ఈ ప్రయాణంలో తన అనుభవాలను సందేశం ద్వారా పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వ్యోమగాములను పంపించి అక్కడ పలు ప్రయోగాలు చేయించడానికి అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్'.. నాసా, స్పేస్‌ఎక్స్, ఇస్రో, ఐరోపా అంతరిక్ష సంస్థ ఈఎస్‌ఏ భాగస్వామ్యంతో ఈ ప్రయోగాన్ని చేపట్టింది. దీర్ఘకాలంపాటు చేపట్టే రోదసి యాత్రల్లో వ్యోమగాముల శారీరక మార్పులపై ప్రధానంగా ఈ మిషన్‌లో రిసెర్చ్ చేయనున్నారు. రోదసి యాత్రల సమయంలో కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై కలిగే ప్రభావం.. ఇలా 60కి పైగా శాస్త్రీయ ప్రయోగాలను చేయనున్నారు. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా ఈ ప్రయోగాన్ని చేపట్టారు. ఈ ప్రయోగానికి భారత వ్యోమగామి శుభాన్షు పైలట్‌గా వ్యవహరిస్తున్నారు.



# శాంతిభద్రతలకు వఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

- మతవిద్వేషాలు రెచ్చగొట్టే వారిని ఏరిపారేస్తాం
- ఎపి బ్రాండ్‌ను గత పాలకులు తుంగలో తొక్కారు
- డ్రగ్స్, గంజాయి లేకుండా కఠిన చర్యలు
- అడ్డొచ్చిన వారిని తొక్కేస్తూ ముందుకు వెళతాం
- గుంటూరు మారథాన్‌లో సిఎం చంద్రబాబు నాయుడు

గుంటూరు:రాష్ట్రంలో మత విద్వేషాలు రెచ్చగొడితే ఊరుకోమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు హెచ్చరించారు. రాజకీయం ముసుగులో రౌడీయిజం చేస్తే తోక కట్ చేస్తానని వార్నింగ్ ఇచ్చారు. గురువారం గుంటూరులో యాంటీ నార్కొటిక్స్ డేలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. గంజాయి సాగుతో దేశాన్ని, ఏపీని నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్‌ను గత పాలకులు నాశనం చేశారని ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై యుద్ధాన్ని ప్రకటిస్తున్నానని ఉద్ఘాటించారు. అడ్డొస్తే తొక్కుకుంటూ వెళ్తాం.. వదిలిపెట్టమని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గంజాయి ఎవరూ వాడినా వదిలిపెట్టమని.. లా అండ్ ఆర్డర్‌లో చాలా సమస్యలు చూశానని తెలిపారు. రాయలసీమలో ముఠాలను అణచివేసిన పార్టీ టీడీపీ అని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో ముఠా కక్షలు ఉండటానికి వీల్లేదని అన్నారు. మారితే మారండి.. మారకపోతే ఏపీలో ఉండే అర్హత లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

గంజాయి నిర్మూలన బాధ్యత కేవలం ప్రభుత్వానిదే కాదు.. ప్రతిపక్షాలు కూడా ముందుకువచ్చి ప్రజల్లో చైతన్యం తేవాలని సీఎం చంద్రబాబు కోరారు. చైతన్యం తెచ్చి ఓట్లు కోరాలి తప్ప రాజకీయ లబ్ది పొందుతామంటే కుదరదని తేల్చిచెప్పారు.



2వ..

## రాజమహేంద్రి అంటేనే గోదావరి

- ఎందరో మహానుభావులకు జన్మస్థానం
- పర్యాట రంగంతో ఏటా 4లక్షల మందికి ఉపాధి
- అఖండ గోదావరికి శంకుస్థాపనలో
- డిప్యూటి సిఎం పవన్

## మద్యం మాఫియాను పెంచి పోషించారు

- ఐదేళ్ల పాలనలో రైతులను నట్టేట ముంచారు
- ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కులేదు
- జగన్ తీరుపై మండిపడ్డ పిసిసి చీఫ్ షర్మిల



2వ..

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం



2వ..

# ఫీజులు వసూళ్లే కాదు.. పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే

- మాదక ద్రవ్యాలు లేని సమాజం కోసం కృషి
- యువతను ఆరోగ్యంగా ఉజ్వల భవిష్యత దిశగా నడిపించాలి
- డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి
- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సిఎం పిలుపు
- స్కూల్స్,కాలేజీల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలదే బాధ్యత
- అవసరమైతే సైకాలజీ ప్రొఫెషనల్స్‌ను నియమించుకోవాలి
- మదక ద్రవ్యాలను అరికట్టే సందర్భంలో కఠిన చర్యలు తప్పవు
- డ్రగ్స్ వ్యతిరేక సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

"తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం.



2వ..



2వ..

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం

- 29న బోర్డును ఆవిష్కరించనున్న హోంమంత్రి అమిత్ షా
- నిజామాబాద్ పర్యటనలో కిషన్ రెడ్డి వెల్లడి



2వ..

## పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్

- చాక్లెట్లు, బిస్కట్ల రూపంలో సరఫరా
- ఆందోళన వ్యక్తం చేసిన మంత్రి సీతక్క



## నగరంలో ఆషాడ బోనాల సందడి

**గోల్కొండలో తొలిబోనం సమర్పించిన కవిత**

హైదరాబాద్: ఆషాఢ మాసం బోనాలు భాగ్యనగరంలో ప్రారంభమయ్యాయి. చారిత్రాత్మక గోల్కొండ కోటపై వెలిసిన జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో తొలి బోనంతో బోనాల సందడి ప్రారంభమైంది. తెలంగాణ సంస్కృతికి, అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నగరంలో సందడి మొదలయ్యింది. ఈ క్రమంలో గోల్కొండ జగదాంబిక మహంకాళి, ఎల్లమ్మ తల్లికి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బోనం సమర్పించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా దీవించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు కవిత పేర్కొన్నారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు



2వ..

- దేశంలో ప్రజాస్వామ్యం అత్యుతన్నదమైనది
- భారత సుప్రీం ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ వ్యాఖ్య

# పిల్లల వరకు చేరుతున్న డ్రగ్స్



ములుగు:తెలంగాణలో డ్రగ్స్ వ్యసనం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో, నేషనల్ ఆంటీ డ్రగ్స్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ శాఖ చేపట్టింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్ అనే వ్యాధి యువతను భయంకరంగా పీడిస్తోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. 'ఇది ఒకప్పుడు విదేశాల్లో మాత్రమే వినిపించే సమస్య. ఇప్పుడు మాత్రం స్కూళ్ల దాకా ప్రవేశించింది. చాక్లెట్లు, బిస్కెట్లు రూపంలో పిల్లలకు చేరుతోంది. ఇది అత్యంత భయంకరమైన పరిస్థితి,' అని సీతక్క అన్నారు. డ్రగ్స్‌ను వ్యాపారంగా మార్చిన కొంతమంది, లాభాల కోసం సమాజాన్ని మత్తులోకి లాగుతున్నారన్నారు. డ్రగ్స్‌కు బానిసలైన విద్యార్థులు, యువత తమ జీవితాలను నాశనం చేసుకుంటూ తల్లిదండ్రులకు బాధను మిగులుస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. 'ఇలాంటి వారిని సొసైటీ కూడా తిరస్కరించే అవకాశం ఉంది. ఇది కేవలం వారి జీవితమే కాదు ? సమాజానికే ప్రమాదం' అని పేర్కొన్నారు. మత్తు పదార్థాల వాడకం మూలంగా చిన్నారులపై అత్యాచారాలు, వృద్ధులు ఆడపిల్లలపై రేపులు, హత్యలు వంటి దారుణాలు జరుగుతున్నాయని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. 'ఇది నేరం మాత్రమే కాదు, మానవత్వాన్ని మరిచే స్థితి,' అని అన్నారు.

ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి ఉన్నదని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 'ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తుపదార్థాలను తిరస్కరించి, డ్రగ్స్ నిర్మూలన కోసం కృషి చేయాలి' అంటూ ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె పోలీస్ శాఖకు, కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. డ్రగ్స్ వంటి ముప్పుల నుంచి సమాజాన్ని రక్షించాలంటే, ప్రభుత్వం మాత్రమే కాదు, ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని అన్నారు.

## నిజామాబాద్ పసుపుబోర్డు రైతులకు గర్వకారణం



**నిజామాబాద్:** నిజామాబాద్ ప్రాంత రైతులకు పసుపు బోర్డు బహుమతి అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్‌లో పర్యటిస్తున్న ఆయన.. మీడియా సమావేశంలో మాట్లాడారు. పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్‌ట్యాపింగ్ కేసును సీబీఐతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డు ఏర్పాటు నిజామాబాద్ ప్రజలు గర్వించాల్సిన సమయం అని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పసుపు బోర్డు లోగోను ఆవిష్కరించారు. 29న పసుపు బోర్డు ఆఫీస్ ను హోం మంత్రి అమిత్ షా ప్రారంభిస్తారని, పలు రాష్ట్రాలు కోరినా కేంద్రం నిజామాబాద్ కే బోర్డు కేటాయించిందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐతో విచారణ జరిపించాలని, ట్యాపింగ్ చేసింది పోలీసులే కాబట్టి సిబిఐ కి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ తో సిఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. పోలీసులపై పోలీసులే దర్యాప్తు జరిపే పరిస్థితి వచ్చిందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ సందర్భంగా అమిత్ షా రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపి ధర్మపురి అర్వింద్, స్థానిక నేతలతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు.

## పార్లమెంట్ ఎప్పటికీ సుప్రీం కాదు



ముంబై: భారత్‌లో రాజ్యాంగమే అత్యున్నతమైందని.. ప్రజాస్వామ్యంలోని మూడు విభాగాలు దాని కిందే పనిచేస్తాయని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు. అందరూ అనుకుంటున్నట్లు లేదా భావిస్తున్నట్లు పార్లమెంట్ సుప్రీం కాదన్నారు. ప్రజాస్వామ్యం ఛత్రం కింద పార్లమెంట్ ఒకటని అభిప్రాయపడ్డారు. బేసిక్ స్ట్రక్చర్ డాక్ట్రిన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగాన్ని సవరించేందుకు పార్లమెంట్‌కు అధికారాలు ఉన్నాయి. కానీ, రాజ్యాంగం ప్రాథమిక రూపాన్ని మాత్రం అది మార్చలేదన్నారు. భారత 52వ సీజేఐగా గవాయ్ గత నెల బాధ్యతలు స్వీకరించారు. తూర్పు మహారాష్ట్రలోని అమరావతిలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. శాసన, న్యాయ, కార్యనిర్వాహక విభాగాల్లో ఏది అత్యున్నతమైందని తరచూ చర్చ తలెత్తుతోందని గవాయ్ అభిప్రాయపడ్డారు. ' చాలామంది పార్లమెంట్ అత్యున్నతమైందని అంటారు. కానీ, నా ఉద్దేశంలో భారత రాజ్యాంగమే అత్యంత ముఖ్యమైంది. ప్రజాస్వామ్యంలోని మిగిలిన మూడు విభాగాలు దానికిందే పనిచేస్తాయి. మనం విధులు నిర్వహిస్తున్నామని న్యాయమూర్తులు ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి. మనం ప్రజల హక్కులకు, రాజ్యాంగ విలువలు, నిబంధనలకు రక్షకులం. కేవలం మనకు అధికారం మాత్రమే లేదు. బాధ్యతలు కూడా ఉన్నాయి. తీర్పుల గురించి ప్రజలు ఏమనుకొంటున్నారు అన్నది జడ్జీలను ప్రభావితం చేయకూడదు. మనం స్వతంత్రంగా ఆలోచించాలి' అని పేర్కొన్నారు. తాను రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు అండగా నిలుస్తానన్నారు.

బుల్డోజర్ న్యాయంపై తాను ఇచ్చిన తీర్పు మీద ఆయన స్పందించారు. ప్రతిఒక్కరికీ నివసించేందుకు ఇల్లు ఉండాలన్నారు. చిన్నప్పుడు తాను ఆర్కిటెక్ట్ కావాలనుకొన్నట్లు చెప్పారు. కానీ, తాను లా చదవడం తన తండ్రి కోరిక అని పేర్కొన్నారు.

# ఫీజులు వసూళ్లే కాదు..పిల్లల నడవడిని కట్టడి చేయాల్సిందే



హైదరాబాద్:స్కూల్స్, కాలేజీల్లో మాదక ద్రవ్యాలు దొరికితే అది టీచర్లదే బాధ్యత అని.. పర్యవేక్షించాల్సిన బాధ్యత యాజమాన్యాలదేనని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లో డ్రగ్స్ దొరికితే యాజమాన్యాలపై కూడా కేసులు పెట్టండని ఆదేశిస్తున్నానని సీఎం రేవంత్ అన్నారు. ఫీజులు తీసుకుంటాం.. బాధ్యత తీసుకోం అంటే కుదరదని హెచ్చరించారు. బిహేవియరల్ ఛేంజెస్ గురించి చెప్పే సైకాలజీ ప్రొఫెషనల్స్ ను నియమించుకోవాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. పిల్లల వ్యవహార శైలిలో మార్పును గమనించాల్సిన బాధ్యత టీచర్లది, యాజమాన్యాలదేనని అన్నారు.


శిల్పకళా వేదికలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న అంతర్జాతీయ యాంటీ డ్రగ్ , ఇల్లీగల్ ట్రాఫికింగ్ డే అవగాహన కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. డ్రగ్స్, గంజాయి గురించి టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇస్తే.. కట్టడి చేస్తామని అన్నారు. స్కూల్స్, కాలేజీల్లో కూడా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్కూల్స్, కాలేజీల ముందు గంజాయి చాక్లెట్స్ అమ్మినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ టార్గెట్ న్యూయార్క్ అని.. బెంగళూర్, ముంబై, ఢిల్లీ కాదని అన్నారు. తెలంగాణలో 68 శాతం జనాభా యువత అని.. యువతకు స్కిల్స్ పెంపొందిం చేందుకు శిక్షణ ఇస్తే న్యూయార్క్ తో పోటీ పడగలమని అన్నారు. మాదక ద్రవ్య రహిత సురక్షితమైన సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యువతను ఆరోగ్యకరమైన ఉజ్వల భవిష్యత్తు వైపు నడిపించడమే లక్ష్యంగా కలిసి పని చేద్దామని 'కోరారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ సంకల్పానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఐటీ, ఫార్మా హబ్‌గా ఉన్న తెలంగాణ.. గంజాయి, డ్రగ్స్ హబ్‌గా మారితే మనందరం విఫలమైనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గడ్డపై గంజాయి, డ్రగ్స్ వైపు చూస్తే వారి వెన్ను విరుస్తామని ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణమే స్పష్టంగా చెప్పానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 'తెలంగాణ అంటే ఉద్యమాలు.. పోరాటాల గడ్డ. ఉద్యమాల గడ్డ డ్రగ్స్‌కు అడ్డాగా మారితే అవమానకరం. పాఠశాలల నుంచి యూనివర్సిటీల వరకు విద్యార్థులపై డ్రగ్స్ ప్రభావం పడింది. డ్రగ్స్ మహమ్మారికి బలవుతున్నారు. యువత గంజాయి, డ్రగ్స్‌కు బానిసలైతే దేశం మనుగడకే ప్రమాదం. ఒక దేశాన్ని దెబ్బతీయడానికి శత్రుదేశాలు ఏ మార్గాన్ని ఎంచుకుంటాయో చెప్పలేం. కొన్ని దేశాలు కొవిడ్‌ను ఎంచుకోవచ్చు.. మరికొన్ని దేశాలు డ్రగ్స్‌ను ఎంచుకోవచ్చు. మదక ద్రవ్యాలు తరలించే వారు తెలంగాణ సరహహద్దులో అడుగు పెట్టాలంటే ఒకటికి వందసార్లు ఆలోచించుకునేలా చర్యలు ఉండాలని మంత్రివర్గ సహచరులు, పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చానని అన్నారు. యుద్ధం, సైనికులు అంటేనే.. పంజాబ్ గుర్తుకు వచ్చేది. అలాంటి పంజాబ్ ఇవాళ డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకుంది. డ్రగ్స్ నివారణలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలవాలి యువతను సరైన మార్గంలో పెట్టాలి, అభివృద్ధి పథంవైపు నడిపించాలని స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చాం. 140 కోట్ల జనాభా ఉన్న దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణపతకం రాకపోవటం గురించి ఆలోచించాం. యువతకు సాంకేతిక నైపుణ్యం అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. డ్రగ్స్ నిర్మూలన బాధ్యత పౌరులపై కూడా ఉంది. పిల్లల ప్రవర్తనను గమనించేందుకు ప్రత్యేకమైన సిబ్బందిని నియమించుకోవాలి. స్జబెక్ట్, పీఈటీలను నియమించుకున్నట్టే బిహేవియర్ అబ్జర్వర్స్‌ను నియమించుకోవాలన్నారు. డ్రగ్స్ నివారణకు ప్రత్యేకంగా 'ఈగల్' అనే విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి పంట, సరఫరా, విక్రయంపై ఈగల్ టీమ్ ప్రత్యేక నిఘా పెడుతుంది' అని సీఎం తెలిపారు. సినీనటులు రామ్‌చరణ్, విజయ్‌దేవరకొండకు ఎంత బిజీ షెడ్యూల్ ఉన్నా.. యువతకు మంచి సందేశం ఇవ్వాలని, ఈ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలవాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు' అని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత దిల్‌రాజు, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు ఉన్నతాధికారులు...తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మాఫియాను పెంచి పోషించారు



విజయవాడ:ప్రజా సమస్యలపై మాట్లాడే నైతిక హక్కు జగన్‌కి లేదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. ఐదేళ్లు అధికారంలో ఉండి మద్యం మాఫియా నడిపించారని ఆరోపించారు. రైతులను నట్టేట ముంచారని ఫైర్ అయ్యారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గురువారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. రైతులు చనిపోతున్నా జగన్ కనీసం పట్టించుకోలేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. వైఎస్సార్ చేపట్టిన జలయజ్ఞాన్ని కూడా నిర్లక్ష్యంగానే వదిలేశారని విమర్శలు చేశారు. ఆరునెలల్లో మొత్తం ప్రాజెక్టులు పూర్తి చేస్తానని జగన్ చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క ప్రాజెక్ట్‌ని కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని దుయ్యబట్టారు. ఐదేళ్లలో ప్రజా సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు. కనీసం వైసీపీ కార్యకర్తలకు కూడా అందుబాటులో లేకుండా పోయారని.. ఇప్పుడేమో 2.0 అంటూ మొహం చూపిస్తాడట అని ఎద్దేవా చేశారు వైఎస్ షర్మిల. 'ప్రజలను నమ్మించే ప్రయత్నం జగన్ చేస్తాడట. ఆయనకి ప్రజా సమస్యలు కాదు.. కావాల్సినవి బలప్రదర్శనలు. అందుకే పర్యటనల పేరుతో బలప్రదర్శనలు చేస్తున్నారు. జగన్ చేసిన బలప్రదర్శనలకు ముగ్గురు బలి అయ్యారు. ఆయన ప్రదర్శనలపై ఏపీ ప్రభుత్వం నిషేధం విధించాలి. హత్యలు చేసిన వాళ్లు, చంపిన వాళ్లు ఒప్పుకుంటారా..? వివేకా బాబాయినీ హత్య చేయించి సునీత మీదే తోశాడు. ఇప్పుడు సింగయ్యను చంపి ఏఐ అంటున్నారు. బాబాయిని చంపి సునీత మీద నెట్టివేసిన వాళ్లకు సింగయ్య మృతి మీద అబద్ధాలు చెప్పడం ఒక లెక్కా..? వివేకా హత్య కేసులో సీబీఐ అన్ని ఆధారాలు చూపించింది. హత్య చేసిన వాళ్లు, చేయించిన వాళ్లతో మాట్లాడిన సంభాషణలు ఉన్నాయని సీబీఐ చెప్పింది. అయినా మేము చంపలేదు.. మాకు ఏం తెలియలేదని మాట మార్చలేదా..? ఇప్పుడు సింగయ్య హత్య కూడా అంతే' అని షర్మిల ధ్వజమెత్తారు.

## 345 గుర్తింపులేని రాజకీయ పార్టీలపై అనర్హత




న్యూఢిల్లీ: రాజకీయ పార్టీగా నమోదై ఎన్నికల్లో పోటీ చేయని రాజకీయ పార్టీలపై ఎన్నికల సంఘం కొరడా ఝుళిపించింది. 2019 నుంచి ఇప్పటి వరకు గడిచిన ఆరేళ్లలో ఒక్క ఎన్నికల్లోనూ పోటీ చేయని 345 గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలను గుర్తించి వాటిని డీలిస్ట్ చేసే ప్రక్రియను ప్రారంభించింది. ఆయా పార్టీల కార్యాలయాలు కూడా ఎక్కడా లేవని ఈసీ గుర్తించి ఈ నిర్ణయం తీసుకుంది. ఈ జాబితాలో వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన పార్టీలు ఉన్నాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల సంఘం వద్ద సుమారు 2800కి పైగా గుర్తింపులేని నమోదిత రాజకీయ పార్టీలు ఉన్నాయి. సాధారణంగా ఒక పార్టీ గుర్తింపు పొందాలంటే సాధారణ ఎన్నికల్లో కనీసం 6? ఓట్లను లేదా నిర్దిష్ట సంఖ్యలో సీట్లను గెలుచుకోవాలి. మిగిలిన పార్టీలను నమోదిత గుర్తింపులేని పార్టీలుగానే పరిగణిస్తారు.

# రాజమహేంద్రి అంటేనే గోదావరి



**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరం అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పుష్కర ఘాట్ వద్ద అఖండ గోదావరి ప్రాజెక్టుకు గురువారం ఉదయం కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. రాజమండ్రి అంటే గుర్తుకొచ్చేది గోదావరి తీరం అన్నారు. అలాగే డొక్కా సీతమ్మ, ఆదికవి నన్నయ్యకు జన్మనిచ్చిన నేల గోదావరి ప్రాంతమని పేర్కొన్నారు. మరోవైపు రూ.430 కోట్లతో ఏపీలో పర్యాటక ప్రాజెక్టులు చేపడుతున్నట్లు డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. తీరం వెంట నాగరికత, భాష అన్నీ అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఆంధ్రుల అన్నపూర్ణగా పేరుగాంచిన డొక్కా సీతమ్మకు జన్మనిచ్చిన నేల ఇది అని చెప్పారు. 'ఆదికవి నన్నయ్యతో పాటు ఎంతో మంది కళాకారులకు జన్మనిచ్చిన నేల ఇది. ఎంతో కాలంగా ఉన్న కలను సాకారం చేసే దిశగా ముందుకెళ్లడం ఆనందదాయకం. పర్యాటక రంగంలో యువతకు ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉంటాయి. ప్రాజెక్టు పూర్తయితే ఏటా 4 లక్షల మంది పర్యటకులు పెరిగే అవకాశముంది. శక్తిమంతమైన నాయకులు, ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగామంటే దానికి కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కారణం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆయన ప్రత్యేక కృషి చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పర్యటక కేంద్రాలకు పునరుజ్జీవం అందించాలని కోరుతున్నాం. రాజస్థాన్‌లో వీరులు పుట్టిన నేల నుంచే గజేంద్ర సింగ్ షెకావత్ వచ్చారు. ఆంధ్రుల పౌరుషం ఉన్న ఈ నేల స్వభావాన్ని అర్థం చేసుకుంటున్నారని పవన్ కల్యాణ్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలతో పర్యాటక రంగంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేగంగా అభివృద్ధి చేస్తున్నాయని ప్రశంసించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కేంద్ర మంత్రి షెకావత్ సహకారం అందించారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు కోసం షెకావత్ సహకారం అందించారని కొనియాడారు. ఏపీలో 974 కిలోమీటర్ల నదీ తీరం ఉందని, విదేశాల్లో నదీ తీరాలను పర్యాటక రంగంగా అభివృద్ధి చేసిన విధంగా అఖండ గోదావరి ప్రాజెక్టును పర్యాటకంగా తీర్చిదిద్దుతామన్నారు. 2035 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఏపీలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రాజమండ్రి వద్ద గోదావరిపై 127 సంవత్సరాల చరిత్ర ఉన్న హేవలాక్ రైల్వే వంతెనను టూరిజం స్పాట్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. రాజమండ్రి రూరల్ బొమ్మూరులో రూ.15 కోట్లతో నిర్మాణం చేపట్టిన సైన్స్ మ్యూజియాన్ని కేంద్ర మంత్రి షెకావత్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రారంభోత్సవం చేయనున్నారు. అలాగే దివాన్ చెరువు వద్ద రూ.30 కోట్ల వ్యయంతో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ అకాడమీకి శంకుస్థాపన చేయనున్నారు. అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వస్తున్న సందర్భంగా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ నరసింహ కిశోర్ పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ రహితంగా నిర్వహిస్తున్నామని, తాగునీటికి ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. పుష్కర్‌ఘాట్ వద్ద గజ ఈతగాళ్లు, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచామన్నారు.

# ఆత్మహత్య కోసమే పట్టాలపైకి కారు

## హాట్‌టాపిక్‌గా యువతి వ్యవహారం

హైదరాబాద్:శంకర్ పల్లి రైలు పట్టాలపై కారు తీసుకెళ్లిన లేడీ కేసులో కొత్తకోణం వెలుగులోకి వచ్చింది.. ఆత్మహత్య చేసుకునేందుకు కారుతో సహా పట్టాల మీదకి వెళ్ళినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం తాను ఉంటున్న ఫ్లాట్ నుంచి కార్ తో సహా బయటికి వచ్చింది సోనీ. తన దగ్గరున్న కుక్కను నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో వదిలి వెళ్ళిపోయింది. సూసైడ్ చేసుకోవడానికి కార్ తీసుకొని రైలు పట్టాలపైకి వచ్చింది. కుటుంబ కలహాలే దీనికి ప్రధాన కారణమని పోలీసుల అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆర్మీలో జాబ్ చేయాలని సోనీ ప్రయత్నం చేసింది.. కానీ తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.. మరోవైపు తాను పనిచేస్తున్న సాఫ్ట్వేర్ కంపెనీ నుంచి ఉద్యోగం తొలగించారు. తల్లిదండ్రుల ఆర్మీ జాబు నిరాకరణ, ఉద్యోగం పోవడంతో మానసిక ఆందోళన చెందింది. కార్ తో సహా ట్రైన్ కు ఎదురెళ్లి ఆత్మహత్య చేసుకోవాలని ప్లాన్ చేసింది. అయితే ఇదంతా రీల్స్ కోసమని తొలుత భావించారు. వివరాల్లోకి వెళితే రైలు పట్టాలపై ఓ యువతి హల్‌చల్ చేసింది. ఆమె నిర్వాకంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. నాగులపల్లి-శంకర్‌పల్లి మార్గంలో పట్టాలపై సుమారు 7 కి.మీ మేర యువతి కారు నడిపింది. కారును అడ్డగించిన స్థానికులను ఆమె చాకుతో బెదిరించింది. అదే మార్గంలో వస్తున్న ఓ రైలు లోకో పైలట్ గమనించి ట్రైన్‌ను ఆపారు. స్థానికులు అతికష్టం మీద యువతిని పట్టుకున్నారు. యువతి చేసిన పనితో సుమారు 2 గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం శంకర్‌పల్లి పోలీసులు అక్కడికి చేరుకుని ఆమెను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పట్టాలపై కారు నడిపిన యువతిని లక్నోకి చెందిన రవికా సోనీగా గుర్తించారు. రీల్స్ కోసమే ఈ నిర్వాకానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఆమె హైదరాబాద్‌లోని ఓ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తించినట్లు సమాచారం. ఇటీవల రవికా సోనీని ఉద్యోగం నుంచి తొలగించారు. ఈ క్రమంలో ఆమె మతిస్థిమితం కోల్పోయిందా? డ్రగ్స్ తీసుకుందా? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. ప్రస్తుతం యువతిని చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# పాన్ మసాలా ప్రకటనలు నిషేధించాలి

గుంటూరు: పాన్ మసాలా ప్రకటనలను ఎందుకు నిషేధించరని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ ప్రశ్నించారు. ఈ ప్రకటనల్లో స్టార్ హీరోలు పాల్గొనడం దారుణమని అన్నారు.

పాన్ మసాలా కొనమని స్టార్ హీరోలు, హీరోయిన్స్ ప్రచారం కల్పించడం బాధాకరమన్న ఆయన.. పాన్ మసాలా తయారీ కేంద్రాలను గుర్తించి సీజ్ చేయాలని సూచించారు.. గుంటూరులో ఆయన మాట్లాడుతూ.. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబు మాదకద్రవ్యాల నియంత్రణ కోసం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అన్నారు.. రాష్ట్రంలో గంజాయి సాగును గుర్తించి వాటి మూలాలను నిర్మూలించాల న్నారు.. పాన్ మసాలాతోపాటు 10 రూపాయలు అదనంగా ఇస్తే కిందనుండి మరో చిన్న ప్యాకెట్ తీసి బై వన్ గెట్ వన్ లాగా ఇస్తున్నారు. చిన్న ప్యాకెట్లు వలన చాలా ప్రమాదం ఉంది. క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని హెచ్చరించారు.. కేంద్రం చంద్రబాబు చేతుల్లో ఉంది కాబట్టి గుట్కా, పాన్ మసాలా తయారీ, ఉత్పత్తి కేంద్రాలను కట్టడి చేయాలని సూచించారు సీపీఐ నారాయణ.. చిన్న చిన్న షాపులను, వ్యక్తులను పట్టుకుంటూ వీధిలో నాటకాలు వేస్తే ఉపయోగం ఉండదన్నారు.. ఇక, గతంలో అమరావతి రాజధాని కోసం 30 వేల ఎకరాలను తీసుకున్నారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో అమరావతి రాజధాని అభివృద్ధి కుంటుపడింది.. మరల చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత అమరావతి రాజధానికి పునర్జన్మ వచ్చిందన్నారు.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో చంద్రబాబు ఏడాదిగా పరిపాలన చేస్తున్నారు.. అమరావతి రాజధాని నిర్మాణం కోసం మరో 40 వేల ఎకరాలు కావాలని చంద్రబాబు మాట్లాడడం బాధాకరం.. రైతులు మరలా భూములు ఇచ్చేందుకు ఆసక్తిగా లేరన్నారు.. గతంలో ఇచ్చిన భూములకు సంబంధించి నిర్మాణాలు చేపట్టి, డెవలప్మెంట్ చూపిస్తే రైతులు ఆసక్తిగా మరో 40 వేల ఎకరాలు ఇచ్చేందుకు ముందుకు వస్తారని పేర్కొన్నారు.. పంటలు పండే భూములను ఈ విధంగా చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థలో ఆహార సమస్యలు వస్తాయి.. సూపర్ సిక్స్ హామీలలో తల్లికి వందనం ఒక్క పథకం అమలు చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అలివి కానీ హామీలు ఇచ్చారన్నారు.. గత ఐదేళ్లలో వైసీపీ చేసిన విధ్వంసం నుండి కోలుకోవడానికి సమయం పడుతుంది.. కూటమి ఏడాది పాలనలోనే అన్ని చేయమని మేము అడగడం లేదు.. అమరావతి రాజధానిలో విమానాశ్రయం రావాలన్నారు నారాయణ.. గన్నవరం విమానాశ్రయం చాలా చిన్నది ఇప్పటికే సరిపోవడం లేదు.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
దినపత్రిక

# నందలూరు, తాళ్లపాక బ్రహ్మోత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించిన టీటీడీ చైర్మన్

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 26.**

అన్నమయ్య జిల్లా నందలూరులోని శ్రీ సౌమ్యనాథస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు, తాళ్లపాకలోని శ్రీ చెన్నకేశవ స్వామి, శ్రీ సిద్ధేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రికలను టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్. నాయుడు అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో గురువారం జరిగింది.జూలై 4వ తేదీ నుండి 13వ తేదీ వరకు నందలూరులో శ్రీ సౌమ్యనాథస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. అలాగే, జూలై 5వ తేదీ నుండి 15వ తేదీ వరకు తాళ్లపాకలో శ్రీ చెన్నకేశవ స్వామి మరియు శ్రీ సిద్ధేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఆలయాల విశిష్టతలు, చారిత్రక నేపథ్యాన్ని చైర్మన్ కు అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు శ్రీ నటేష్ బాబు, శ్రీమతి ప్రశాంతి పాల్గొన్నారు



# సంపాదకీయం

## స్థానిక ఎన్నికల్లో బిసి రిజర్వేషన్ల సమస్య !

స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు లైన్ క్లీయర్ చేయడంతో పాటు, డెడ్‌లైన్ కూడా విధించింది. మరోవైపు 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఎన్నికలు నిర్వహించాలని బిఆర్ఎస్, బిజెపి డిమాండ్ చేస్తున్నాయి. కులగణన చేసి చరిత్ర సృష్టించామని, మోడీకి సవాల్ విసిరామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బిసి రిజర్వేషన్ల అమలు అంత సులువు కాదు. స్థానిక ఎన్నికల్లో ఎలా అమలు చేస్తారన్నదానికి అసలు ప్రణాళిక ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. కేంద్రం దీనికి ఆమోదం తెలిపితేనే ముందుకు సాగం సాధ్యం అవుతుంది. ఎన్నికలను 3 నెలల్‌ఓగా పూర్తి చేయాలని హైకోర్డు గడువు విధించడంతో బీసీ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర సర్కారు కసరత్త చేయాల్సి ఉంది. ఎలా చేస్తే అడుగు ముందుకు పడుతుందో ఇప్పుడు సవాల్ కానుంది. కేంద్రాన్ని తిడుతూ పోతే సమస్య పరిష్కారం కాదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం.. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఉభయ సభల్లో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం కోసం ఇప్పటికే పంపించింది. ప్రస్తుతం ఈ రెండు బిల్లులు అక్కడే పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని ఆమోదింప చేయాలని ఢిల్లీలో ధర్నా కూడా నిర్వహించారు. కిషన్‌రెడ్డి ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. అయితే బిసి కులగణన అంతా తప్పుల తడకగా ఉందని బిజెపి వాదిస్తోంది. మరోవైపు కేంద్రం చేసే గణనకే చట్టబద్ధత ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నికల్లో ఇచ్చి న హామీ మేరకు లేదా పదేపదే ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వమే 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశాన్ని ఎలా అమలు చేస్తారన్నది చూడాలి. ప్రస్తుతం ఎస్సీలకు 18, ఎస్టీలకు 10 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే మొత్తం రిజర్వేషన్లు 70 శాతం చేరే అవకాశం ఉన్నది. ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50 శాతం మించరాదని ఇప్పటికే సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. అందువల్ల ప్రభుత్వ నిర్ణయాన్ని ఎవరైనా కోర్టుల్లో సవాల్ చేస్తే మొత్తం ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయే ప్రమాదం ఉన్నది. అలాంటప్పుడు కేంద్రం అంగీకరించకుండా 42శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదు. అది కాకుంటే స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు కూడా సాధ్యం కావు. అందువల్ల పార్టీ పరంగా 42శాతం బిసి రిజర్వేషన్లు ఇస్తామనే ప్రకటన చేయడం మినహా మరోమార్గం లేదు. బిసి రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్‌లో ఆమోదించి, 9వ షెడ్యూల్‌లో చేర్చడం ద్వారా తమిళనాడుకు కల్పించినట్లే తమకు రక్షణ కల్పించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నది. కానీ కేంద్రం నుంచి ఇప్పటివరకూ ఎలాంటి స్పందన రాలేదు. మరోవైపు ఎట్టి పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50 శాతం మించరాదనే సుప్రీంకోర్టు తీర్పు ఉన్నది. దీంతో కోర్టు తీర్పులు, రాజ్యాంగ నిబంధనలులాంటి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ముందుకెళ్లాల్సి ఉంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును గత మార్చిలోనే అసెంబ్లీ అమోదించింది. కానీ బీసీ రిజర్వేషన్ల పెంపు రాష్ట్ర పరిధిలో తీసుకునే నిర్ణయం కాకపోవడంతో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపారు. ప్రస్తుతం ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. దీనిపై ఇప్పటివరకూ రాష్ట్రపతి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంలో న్యాయ నిపుణులను సంప్రదించి, ఆచితూచి అడుగేయాలని భావిస్తున్నట్లుగా కనిపిస్తోంది. రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి తేవడంపైనా ప్రభుత్వం ఆలోచించాల్సి ఉంది. అయితే రాజ్యాంగ పరంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తరవాతే రాష్ట్రపతి ఆఓదం తెలుపుతారు. కాబట్టి ఇలాంటి విషయాల్లో రాష్ట్రపతి కూడా న్యాయ సలహాకు పంపుతారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నేరుగా రాష్ట్ర ప్రభుత్వమే జీవో ఇవ్వడం సాధ్యమువుతందా

అన్న విషయం కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలి. ఇలా చేయడం వల్ల వచ్చే న్యాయపరమైన చిక్కులపైనా ప్రభుత్వం ఆరా తీస్తున్నది. నిజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో అంటే ఈ మూడు నెలల్లో కేంద్రం నుంచి సానుకూల నిర్ణయం రాకపోవచ్చు. అందువల్ల పార్టీపరంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇచ్చి.. ఎన్నికలకు వెళ్లడమే ఉత్తమం. మరోవైపు హైకోర్టు తీర్పు తరవాత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం సానుకూలంగానే ఉన్నట్లు కనిపిస్తోంది. ఎందుకంటే హైకోర్టు తీర్పు తర్వాత సీఎస్ రామకృష్ణారావును పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు కలిసి చర్చించారు. ఈ సందర్భంగా కోర్టు తీర్పులోని అంశాలను వివరించారు. రిజర్వేషన్లపై క్లారిటీ వస్తే.. వెంటనే ఎన్నికల ప్రక్రియ ప్రారంభించేం దుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇదే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డికి సీఎస్ రామకృష్ణారావు వివరించినట్లు తెలిసింది. రిజర్వేషన్ల బిల్లుపై రాష్ట్రపతి నుంచి ఎలాంటి ఆమోదం రాకుంటే తమిళనాడు తరహాలో సుప్రీంకోర్టు మెట్లెక్కాలని కొందరు సూచించినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణలో కులగణన, ఇక్కడి నుంచి వెళ్లిన రిజర్వేషన్ల బిల్లులపై కేంద్రం పెద్దగా స్పందించడం లేదు. సానుకూలతనూ వ్యక్తం చేయడం లేదు. ఈ నేపథ్యంలోనే కేంద్రం జనగణనతోపాటు కుల గణన చేపట్టాలని నిర్ణయించింది. ఈ క్రమంలో బీసీ రిజర్వేషన్ల బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం లభిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. సమగ్ర కులగణన సర్వే వివరాలు, అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లు ఆధారంగా నేరుగా

బీసీలకు నేరుగా 42 శాతం రిజర్వేషన్లను ప్రకటిస్తే వచ్చే న్యాయపరమైన చిక్కుల నేపథ్యంలో.. ప్రభుత్వం ఏం చేస్తుందన్న చర్చ సాగుతోంది. ఓ రకంగా ఇది అంత సులవైన విషయం కాదు. ప్రభుత్వ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకలా తయారయ్యింది.

## కాంగ్రెస్ మెడకు బిసి రిజర్వేషన్ల ఉచ్చు

హైదరాబాద్: స్థానిక ఎన్నికలు మూడు నెలల్లోగా నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశించడంతో బిసి రిజర్వేషన్లు లేకుండా ముందుకు వెళ్లడం కుదరని పనిగా కాంగ్రెస్‌లో చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లపై విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. కుటగణన చేశామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వానికి అమలు పెద్ద సవాల్ కానుంది. కేంద్రం అమలు చేయకుండా బిల్లుపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. పార్టీపరంగా రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలకు వెళ్లడంపై రాష్ట్ర ప్రభుత్వం ఆశలు పెట్టుకున్నది. దీనిని మిగతా పార్టీలు ఎలా స్పందిస్తాయన్నది కూడా ముఖ్యమే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో చర్చలు జరుపుతున్నారని సమచారం. కు ఈ మేరకు కాగ్రెస్ శ్రేణులు కూడా సంకేతాలిచ్చారు. మరోవైపు హైకోర్టు తీర్పును స్వాగతిస్తూ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. పార్టీపరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై త్వరలోనే పీసీసీ స్థాయిలో నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. రిజర్వేషన్ల ఖరారుకు హైకోర్టును సర్కారు నెల రోజులు, ఆ తర్వాత ఎన్నికల నిర్వహణకు ఈసీ రెండు నెలల సమయం అడిగాయి. దీనిని దృష్టిలో ఉంచుకొనే స్థానిక ఎన్నికల నిర్వహణకు హైకోర్టు 3 నెలల గడువును నిర్దేశించింది. ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లో బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. కానీ బీసీ బిల్లులపై రాష్ట్రపతి నిర్ణయం రాకున్నా.. నేరుగా రిజర్వేషన్లు ప్రకటిస్తే కోర్టులు అడ్డుకున్నా.. నెలరోజుల గడువు మించిపోయే అవకాశం ఉన్నది. ఈ నేపథ్యంలో అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి చేయడం, కాదనుకుంటే నేరుగా కాంగ్రెస్ పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అధికార పార్టీ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. 22 నుంచి 23 శాతం చట్టపరంగా, మరో 20 శాతం పార్టీపరంగా జనరల్ స్థానాల్లో బీసీలకు సీట్లు కేటాయించాలని భావిస్తున్నట్లు సాచారం. 42 శాతం స్థానాలను బీసీలకు కేటాయిస్తే అనివార్యంగా మిగిలిన పార్టీలు కూడా బీసీలకు అదేస్థాయిలో రిజర్వేషన్లు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా తాము అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని, తర్వాత కేంద్రంపై ఒత్తిడి కొనసాగించవచ్చనేది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచనగా కనిపిస్తున్నది. అయితే ఇది ఎలా సాధ్యమన్నది కూడా ప్రశ్నే.

# వర్షాల పట్ల.అప్రమత్తంగా ఉండండి.

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 26.**



వర్షాలు కురుస్తున్న తరుణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరంలోని 15వ వార్డు లోని పద్మావతి పార్క్ , పరిసర ప్రాంతాల్లో అధికారులతో కలసి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజూ చెత్త బండి వస్తోందా, త్రాగునీరు సకాలంలో వస్తున్నాయా అనే విషయాలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న తరుణంలో పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. వర్షపు నీరు రోడ్లపైకి రాకుండా తొలగించాలని అన్నారు. దోమలు మురుగునీటి కాలువల్లో చెత్తను ప్రబలకుండా మందులు పిచికారీ చేయించాలని అన్నారు. పద్మావతి పార్కులోనీ వాకింగ్ ట్రాక్ లో గుంతలను సరి చేసి, శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే అన్నా క్యాంటీన్ ను పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, ఏసిపి బాలాజి , డి.ఈ.లు మహేష్, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

# టీటీడీ ఉద్యోగులకు 2వేల హెల్మెట్లు పంపిణీ

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 26.**





టీటీడీ ఉద్యోగులకు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తో కలిసి గురువారం హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని హెల్మెట్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. ఇటీవలే 500 హెల్మెట్లు పంపిణీ చేశామని, అమాలాపురానికి చెందిన శ్రీ నిమ్మకాయల సత్యనారాయణ, హైదరాబాద్ కు చెందిన శ్రీ నాగేంద్ర ప్రసాద్ అనే దాతలు విరాళంగా ఇచ్చిన 2 వేల హెల్మెట్లు ప్రస్తుతం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో మరో 7500 హెల్మెట్లు టీటీడీ ఉద్యోగులకు అందిస్తామని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్లు ధరించాలని ఆయన కోరారు.టీటీడీ సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ మాట్లాడుతూ టీటీడీ ఉద్యోగులకు అందిస్తున్న హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయడం వల్ల ప్రమాదాల్లో ప్రాణాలను కాపాడుకోవచ్చుని చెప్పారు. హెల్మెట్లు ధరించడంపై అలిపిరి, ఘాట్ రోడ్ల వద్ద ఎప్పటికప్పుడు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని తెలిపారు. సురక్షిత ప్రయాణం కోసం తిరుమలకు వచ్చే భక్తులందరూ తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో శ్రీ రాజేంద్ర, వీజీవో శ్రీమతి సదా లక్ష్మీ, అన్న ప్రసాదం స్పెషల్ ఆఫీసర్ శ్రీ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకాలను ప్రోత్సహించండి: ఎంపీడీఓ రాణెమ్మ

**సి. బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 26**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో రైతులు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించేలా ఉపాధి హామీ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నందు ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పనులను సోషల్ ఆడిట్ బృందం తనిఖీ చేయనున్నారని, కావున ఉపాధి హామీ పనులకు సంబంధించిన వర్క్ ఫైల్స్, ఎంబుక్కులు, ఉపాధి హామీ పనుల ఫోటోలు, సెవెన్ రిజిస్టర్లు, పనులకు సంబంధించిన రికార్డుల జాబితా ను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. అలాగే ఉపాధి హామీ పథకం కింద రైతులు పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సహించేలా ఉపాధి హామీ సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఉపాధి హామీ పనులపై గ్రామాల వారిగా సమీక్ష నిర్వహించారు. ఉపాధి పనులలో అవకతవకలు లేకుండా పనులు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామన్న , జేఈ రంగస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# భవిత కేంద్రంలో ఉపకరణాలు పంపిణీ : ఎంఈఓ జ్యోతి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 26**



సి. బెళగల్ మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు గురువారం ఎంఈఓ జ్యోతి ఉపకరణాలను పంపిణీ చేశారు. దివ్యాంగులైన పిల్లలకు ఫిజియోథెరపీ కోసం నాలుగు వినికిడి పరికరాలను, చక్రాల కుర్చీ,రాలాటర్స్ మొదలైన పరికరాలను అందజేశారు. ఈ ఉపకరణాలు దివ్యాంగులైన విద్యార్థులకు విద్య, వైద్య చికిత్సలో సహాయపడతాయని తెలిపారు. భవిత కేంద్రాల ద్వారా పిల్లలకు వివిధ రకాల శిక్షణలు కూడా అందిస్తారని, ఇందులో స్పీచ్ థెరపి, ఫిజియోథెరపీ ద్వారా దివ్యాంగ పిల్లల జీవితాలను మెరుగుపరచడానికి, వారిని సమాజంలో మరింత కలిపి ఎందుకు ఈ ఉపకారణాలు సహాయపడతాయని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిత కేంద్రం సిబ్బంది సోమశేఖర్ రెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# విభజన చట్టం మేరకు పెరగని అసెంబ్లీ సీట్లు

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. దీనిపైనా చంద్రబాబు ఒత్తిడి చేసే అవకాశం లేకపోలేదు. అయితే జనాభా గణన జరిగే వరకు వేచి చూస్తారని అంటున్నారు. జనభా లెక్కలు తేలాక ఎలాంటూ డీ లిమిటేషన్ జరగవచ్చని అంటున్నారు. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు

కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల సీట్లకు సంబంధించి గ్రామిణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు.

# కొణిదెలలో రూ.50 లక్షలతో అభివృద్ధి పనులు ...!







**త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ శంకుస్థాపన**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆదేశాలను నెరవేరుస్తాం..**

**నాలుగు నెలల్లో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నందికొట్కూర ఉత్తేజిత ప్రతినిధి జూన్26 :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో... ప్రజల యొక్క అవసరాలు, ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పథకాలను అమలుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.

గురువారం నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సొంత నిధులు రూ.50 లక్షలతో 90వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ నిర్మాణానికి సంబంధించి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎంపీ శబరి, నందికొట్కూరు, రైల్వే కోడూరు ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, అరవ శ్రీధర్, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ లు పాల్గొని భూమిపూజ నిర్వహించి పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.. గ్రామానికి అవసరమైన 90 వేల లీటర్ల తాగునీటి ట్యాంకుకు భూమి పూజ, శంకుస్థాపన కార్యక్రమానికి మీ అందరితో కలిసి పాల్గొనడం చాలా సంతోషమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ,ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి చక్కటి ప్రణాళికలతో గ్రామస్థాయి వరకు పథకాలను అమలు చేసేలా అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. గత ఏడాది కాలంగా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మన జిల్లాలో చేసుకున్నాం, ప్రజల యొక్క జీవన ప్రమాణాలు పెరగాలి, ఉపాధి పెరగాలి, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, గ్రామాలు ఎప్పుడూ కళకళలాడుతూ ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో మనము వస్తువులను సమకూర్చుకోవడం ఒక ఎత్తు అయితే, సొంత నిధులతో గ్రామ అవసరాలకు, ప్రజల అవసరాలకు ఇవ్వాలంటే చాలా పెద్ద గొప్ప మనసు ఉండాలన్నారు. ఉపముఖ్యమంత్రి తన ఇంటి పేరు ఉన్న గ్రామానికి పెద్ద మనసుతో స్వయంగా తన పేషీ నుంచి ఈ గ్రామంలో 90 వేల లీటర్ల తాగు ట్యాంక్ నిర్మించడానికి సొంత నిధులు కలెక్టర్ కి పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చాం, టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసి ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ ద్వారా పనిని ప్రారంభించడం జరిగిందని. పనిని చాలా నాణ్యతగా చేయాలి, కొణిదెల గ్రామాన్ని ఆదర్శంగా అందరికీ చూపించాలనీ ఉప ముఖ్యమంత్రి సూచించారని కలెక్టర్ తెలిపారు. నాలుగు నెలల్లో పని పూర్తి చేసేందుకు కృషి చేయాలని ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీకి సూచించామన్నారు. పనులు పూర్తయ్యాక ప్రారంభోత్సవ సమయంలో ఉపముఖ్యమంత్రి చేతుల మీదుగా గ్రామస్తులకు అందించే విధంగా కార్యక్రమానికి ఆహ్వానిస్తామని పేర్కొన్నారు. మన జిల్లాలో గత ఏడాది 489 గ్రామాల్లో ఒకేసారి గ్రామ సభలు చేసుకుని రూ..85 కోట్ల ఉపాధి హామీ నిధుల అనుసంధానంతో సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డబ్ల్యూబిఎం రోడ్లు పూర్తి చేసుకున్నాం. ఈ సంవత్సరం కూడా సుమారు 100 కోట్ల రూపాయలతో రహదారి కనెక్టివిటీ లేని గ్రామాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులు పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. రూ.10 కోట్ల ఖర్చుతో ఎక్కడెక్కడ గుంతలు ఉన్నాయో వాటిని కూడా పూడ్చడం జరిగింది. మనం అమరావతికి కనెక్ట్ కావడానికి చాలా చక్కటి 340 సి జాతీయ రహదారి ఎంతో ఉపయోగకరమైనది. ఎక్కడా లేని విధంగా జిల్లాలో దాదాపు 9 జాతీయ రహదారులు ఉన్నాయి. ఇందులో పాతవి నాలుగు, కొత్తగా ఐదు జాతీయ రహదారులు వస్తున్నాయి. గృహ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎస్సీ, బీసీలకు 50 వేల రూపాయలు, ఎస్టీలకు 75 వేల రూపాయలు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తోంది. గృహ నిర్మాణాలు ఇంకను పూర్తి చేసుకొని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అనంతరం ఎంపీ శబరి మాట్లాడుతూ... గత ఐదు ఏళ్లలో మన ఊరు, మన నియోజకవర్గం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందో మీ అందరికీ తెలుసన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సర కాలంలోనే గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. ఎప్పుడో ఎన్నికల ముందు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కొణిదెల గ్రామానికి వచ్చి ఇక్కడి చెట్టు కింద కూర్చొని గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని , ఇచ్చిన హామీ ప్రకారం సొంత నిధులు రూ.50 లక్షలు గ్రామానికి ఇచ్చారు. రాజకీయాలలో ప్రజా సమస్యలపై స్పందించే ఇలాంటి నాయకులు కావాలి. ప్రజాసేవ చేసే నాయకులు మనకు ఎంతో ముఖ్యం. ఉప ముఖ్యమంత్రి పంపిన నిధులను గ్రామానికి అవసరమైన విధంగా సరైన పనిని కలెక్టర్ గ మంజూరు చేసినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. .

అంతేగాక నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మాట్లాడుతూ... అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలవడం జరిగిందని. ఈ సందర్భంగా గతంలో గ్రామానికి విచ్చేసిన సందర్భాన్ని గుర్తు చేయడం జరిగింది. ఇందుకు స్పందించిన ఉపముఖ్యమంత్రి గ్రామ మౌలిక వసతులకు నిధులు మంజూరు చేయాలని తన అధికారులను ఆదేశించారు. అలాగే ఆనాడు తాను ఇచ్చిన మాట మేరకు గ్రామంలో 90 వేల లీటర్ల సామర్థ్యం గల తాగునీటి ట్యాంక్ నిర్మాణానికి రూ.50 లక్షల నిధులను వెంటనే జిల్లా కలెక్టర్ కి అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఇందుకు గ్రామ ప్రజలందరి తరఫున ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. గ్రామంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యతో పాటు ఇతర సమస్యలపై కూడా ప్రాధాన్యత పరంగా పూర్తి చేసుకునేలా ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలను అందరికీ అందజేయడం జరుగుతుంది. ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం డబ్బులు ఇవ్వడం కూడా జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్, కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ కొణిదెల గ్రామంలో ఉపముఖ్యమంత్రి సొంత నిధులతో చేపట్టిన 90 వేల లీటర్ల త్రాగునీటి ట్యాంక్ భూమి పూజ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు .ఏదైనా మాట ఇస్తే ఉప ముఖ్యమంత్రి దాన్ని నిలబెట్టుకుంటారు. కేవలం డబ్బులు ఇవ్వడమే కాదు ఆ పనిని నాణ్యతగా పూర్తి చేసేంతవరకు పర్యవేక్షణ చేస్తారు. గ్రామీణాభివృద్ధిలో గతంలో ఎవ్వరు చేయని విధంగా గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అంతేగాక రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఈ కొణిదల గ్రామానికి వచ్చి.. తన ఇంటిపేరు ఉన్న గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడానికి సొంత నిధులు రూ.50 లక్షలు ఇవ్వడం ఆయనకు ఉన్న గొప్ప మనసుకు ఉదాహరణ. సాయం చేయడంలో ఆయనకు ఎంతో ఆనందం ఉంది అలాంటివారు చాలా అరుదుగా ఉంటారని, ప్రజా సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన్, జిల్లా, మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వాళ్లిద్దరూ 'మేఘా'కు దోస్తులే...?



బనకచర్ల ప్రాజెక్టు 'మేఘా కృష్ణారెడ్డి' కోసమే చేస్తున్నారంటూ..రిటైర్డ్ పోలీసు అధికారి ఏబీ వేంకటేశ్వరరావు చేసిన ఆరోపణలు రాజకీయ, అధికార వర్గాల్లో సంచలనం సృష్టిస్తున్నాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు నూటికి నూరుశాతం నిజమని చాలా మంది సీనియర్ అధికారులు, రాజకీయనాయకులు ఆయన వ్యాఖ్యలను సమర్థిస్తున్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మేఘా కృష్ణారెడ్డి హవా సాగుతుందని, బద్ధ శత్రువులైన 'చంద్రబాబు', 'జగన్'లూ..ఆయన విషయంలో మాత్రం అన్నాదమ్ముల్లా వ్యవహరిస్తారు. ఎవరు అధికారంలో ఉన్నా 'మేఘా కృష్ణారెడ్డి'కి మాత్రం ఆంధ్రా ప్రజల సొమ్ములను అప్పనంగా దోచిపెడతారనే విమర్శలు ఉన్నాయి. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 'మేఘా కృష్ణారెడ్డి'కి పట్టిసీమ ప్రాజెక్టును టిడిపి ప్రభుత్వం కట్టబెట్టింది. అప్పట్లో దీనిపై 'జగన్' బృందం నానా రాద్ధాంతం చేసింది. పట్టిసీమలో అవినీతి జరిగిందని 'మేఘా కృష్ణారెడ్డి' 'చంద్రబాబు'కు ముడుపులు ఇచ్చారని ఢిల్లీ దాకా ఫిర్యాదులు చేశారు. తాము అధికారంలోకి వస్తే..దాని సంగతి తేలుస్తామని ప్రకటించారు. అయితే..వాళ్లు అధికారంలోకి వచ్చిన తరువాత కనీసం మాట మాత్రంగానైనా..దాని ఊసు ఎత్తలేదు సరికదా..? అంతకు మించి ప్రాజెక్టులను 'జగన్' వారికి కట్టబెట్టారు. ప్రతిష్టాత్మకమైన పోలవరం ప్రాజెక్టు పనులు చేస్తోన్న నవయుగను తప్పించి మేఘాకు 'జగన్' అప్పగించారు. అప్పట్లో దీనిపై టిడిపి మండిపడింది. అంతేనా..నాడు-నేడు పనులతో పాటు అనేక పనులను 'జగన్' మేఘాకు అప్పగించారు. అయితే..అప్పట్లో టిడిపి అధినేత 'చంద్రబాబు'తో పాటు, ఆయన సహచరులు దీనిపై విమర్శలు, ఆరోపణలు గుప్పించారు.అయితే..2024లో మళ్లీ అధికారంలోకి వచ్చిన 'చంద్రబాబు' మేఘాపై చర్యలు తీసుకుంటారేమోనని టిడిపి కార్యకర్తలతో పాటు, సానుభూతిపరులు ఆశించారు. అయితే..ఆయన అధికారంలోకి వచ్చిన అరగంటలోనే...'మేఘా కృష్ణారెడ్డి' ఆయన కార్యాలయంలో వాలిపోయారు. అంతేనా..ఆయనను తన ఊరికి ఆహ్వానించి దేవుడి ఆశీస్సులు అందించారు. దీంతో..మళ్లీ 'మేఘా కృష్ణారెడ్డి' హవా ఇక్కడ మొదలైందని అందరికీ అర్థమైంది.

జగన్ అధికారంలో ఉన్నప్పుడు మళ్లీ 'చంద్రబాబు'ను అధికారంలోకి రానీయకుండా చేసేందుకు టివి9 మీడియాను కొనుగోలు చేసి 'మేఘా కృష్ణారెడ్డి' 'చంద్రబాబు'కు వ్యతిరేకంగా తన మీడియాను ఉసిగొల్పారు. అదొక్కటే కాదు..10టివితో పాటు మరికొన్ని ఛానెల్స్‌ను టిడిపికి వ్యతిరేకంగా ఎగదోశారు. ఎట్టిపరిస్థితుల్లో 'చంద్రబాబు' అధికారంలోకి రాకూడదనే భావనతో 'మేఘా కృష్ణారెడ్డి' చేయాల్సిందంతా చేసేశారు. అయితే..ప్రజలు దాన్ని పట్టించుకోకుండా 'చంద్రబాబు'కు అధికారం కట్టబెట్టారు. తనకు వ్యతిరేకంగా అంత చేసిన 'మేఘా కృష్ణారెడ్డి'ని మళ్లీ 'చంద్రబాబు' ఎందుకు చేరదీశారు. పోలవరం ప్రాజెక్టు పనుల దృష్ట్యా కాంట్రాక్టర్‌ను మారిస్తే..నష్టం వాటిల్లుతుందన్న ఆయన మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు. అయితే..ఇప్పుడు బనకచర్ల వ్యవహారంలో మళ్లీ మేఘా అంటే..ఏదో జరుగుతోందన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి.

## మాదకద్రవ్యాలు సేవిస్తే అనర్థాలే:ఎంపీ, ఎమ్మెల్యే

**గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలను గమనిస్తే వెంటనే పోలీస్ లకు సమాచారం ఇవ్వలి**

**ఆత్మకూరు డిఎస్పి ఆర్ఆర్ నాయక్ నందికొట్కూరు పట్టణ రూరల్ సిఐలు ఎస్సైల పర్యవేక్షణ ర్యాలీ**

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూర్ జూన్ 26**





మాదకద్రవ్యాలు సేవించిన వారి జీవితం అనార్ధన పాలవుతుందని మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా గురువారం నందికొట్కూరు పట్టణంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ ర్యాలీలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ,ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మాదకద్రగాలు నిర్మూలనలో చైతన్యం వస్తుంది కాబట్టి నందికొట్కూరు నియోజకవర్గంనికూడా లో డ్రగ్స్ రహిత జ తీర్చిదిద్దాలని అన్నారు.

డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వలన్నారు. పాఠశాలలలో, కాలేజీ లలో విద్యార్థులచే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాలపై పై ప్రతిజ్ఞ చేయించాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి,పట్టణ కౌన్సిలర్లు, నందికొట్కూరు పట్టణ పరిధిలోని ప్రభుత్వ అధికారులు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు విద్యార్థి సంఘాలు విద్యార్థి విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## రేషనలైజేషన్ తో ఇంజనీర్ అసిస్టెంట్లకు పని భారం పెంచవద్దు

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ జూన్ 26**

ప్రభుత్వం తీసుకొచ్చిన రేషన్లైజేషన్లో భాగంగా రెండు మూడు సచివాలయంలో కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసి, క్షేత్రస్థాయిలో పలు ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ల పనులు చేసే మాపై పని ఒత్తిడి పెంచవద్దంటూ సి.బెళగల్ మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీఓ రానెమ్మకు వినతి పత్రం అందజేశారు. రేషనలైజేషన్ ద్వారా ఇద్దరు, ముగ్గురు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చేయవలసిన పనిని ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ చేయాల్సి వస్తుందని, తమపై అదనంగా 100% పని భారం పెరగనుందని ఇది ఆర్టికల్



14 కు పూర్తి విరుద్ధమని వారు లేఖలో తెలియజేశారు. రేష్నలైజేషన్ చేసిన తర్వాత మిగులుగా చూపిన ఇంజనీర్ అసిస్టెంట్లను ఏ విధంగా గుర్తుంచనున్నారని, అలాగే అలాగే వారికి ఎక్కడ పోస్టింగ్ ఇవ్వనున్నారని, తగు విషయంలో పై స్పష్టత మరియు ప్రమోషన్ ఛానల్ పై నిర్దేశిక మార్గదర్శకాలు చేస్సిన తర్వాత బదిలీలు ఇవ్వవలసిందిగా వారు లేఖలో పేర్కొన్నారు.

# దూసుకెళ్తున్న బంగారం ధర.. లక్ష దాటేసి ఇంకా పైపైకి!



దిల్లీ: దేశీయంగా లక్ష రూపాయల మార్క్ దాటి ఆల్‌టైమ్ గరిష్ఠాలకు చేరిన బంగారం ధర.. మరింత పైకి చేరింది. సోమవారం సాయంత్రం తొలిసారి లక్ష రూపాయలు దాటిన 10 గ్రాముల మేలిమి పసిడి ధర.. తాజాగా మరో రూ.2 వేలు పెరిగింది. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి రూ.1,02,000కు చేరింది. అంతర్జాతీయంగా చూస్తే ఔన్సు బంగారం ధర (31.10 గ్రాములు) 3,467 డాలర్లు పలుకుతోంది.

అటు మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలోనూ 10 గ్రాముల పసిడి ధర లక్ష రూపాయలకు చేరువైంది. వరుసగా నాలుగో ట్రేడింగ్ సెషన్‌లోనూ దీని ధర పెరిగింది. జూన్ నెల డెలివరీ కాంట్రాక్ట్ ధర మంగళవారం ఇంట్రాడేలో రూ.1,899 పెరిగి రూ.99,178కి చేరింది. ఆపై రూ.98,880కు తగ్గింది. ఆగస్టు కాంట్రాక్ట్ ధర రూ.99,800 వద్ద కొనసాగుతుండగా.. అక్టోబర్ కాంట్రాక్ట్ గోల్డ్ మాత్రం ఏకంగా రూ.2వేలు పెరిగి లక్ష రూపాయల మార్కు దాటేసింది.

**అక్షయ తృతీయపై ప్రభావం?**

సాధారణంగా అక్షయ తృతీయకు ఎంతోకొంత బంగారం కొనుగోలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. కానీ, బంగారం ధరలు రికార్డుస్థాయిలో ఉండడంతో కొనుగోలుదారులు వెనకడుగు వేస్తున్నారు. అటు బంగారం వర్తకుల్లోనూ ఇదేతరహా అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొనుగోళ్లు తగ్గే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. అక్షయ తృతీయ రోజు నాటికి (ఏప్రిల్ 30న) బంగారం కాస్త అయినా తగ్గుతుందేమోనని చూస్తున్నారు. ఒకవేళ ఇదేస్థాయిలో ధరలు కొనసాగితే ఆ మేర అమ్మకాలపై కొంతమేర ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**కారణమేంటి?**

టారిఫ్‌ల విషయంలో అమెరికా ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల దిశగా ప్రయత్నాలు చేస్తోంది. మరోవైపు చైనాతో మాత్రం వివాదం కొనసాగిస్తోంది. అయితే, వడ్డీ రేట్ల కోత విషయంలో ఫెడ్ చీఫ్ జెరోమ్ పోవెల్, ట్రంప్ మధ్య వివాదం నెలకొంది. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థ గురించి, ఆ దేశ రుణాల గురించి మదుపర్లలో ఆందోళన నెలకొంది. మరోవైపు చైనా సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు బంగారాన్ని పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుండడంతో పసిడి ధర పెరుగుతోందని అనలిస్టులు పేర్కొంటున్నారు.

## ఈ ఏడాది 7 శాతం పెరగనున్న సిమెంట్ డిమాండ్ - క్రిసిల్



ఈ ఆర్థిక సంవత్సరంలో భారత సిమెంట్ రంగం డిమాండ్ 6.50-7.50% పెరిగే అవకాశం ఉందని క్రిసిల్ అంచనా వేసింది. ముఖ్యంగా దేశంలో మౌలిక సదుపాయాల వ్యయం పెరగడం, ఈ సీజన్‌లో రుతుపవనాలు ఆశాజనకంగా ఉంటాయనే అంచనాలు ఉండడం వల్ల గ్రామీణ గృహాల నిర్మాణాలు ఊపందుకుంటాయని, అందుచేత సిమెంట్ రంగానికి డిమాండ్ పెరుగుతుందని ఒక అంచనా. మౌలిక సదుపాయాల పరంగా..రోడ్లు, రైల్వే రంగాలు సిమెంట్ డిమాండ్‌ను పెంచుతాయని క్రిసిల్ ఇంటెలిజెన్స్ నివేదించింది. అంతేకాకుండా ప్రభుత్వ పథకాల జోరు, వడ్డీ రేటు కోతల ప్రభావం వల్ల పట్టణ గృహ నిర్మాణ రంగం కూడా పుంజుకుంటుందని అంచనా. ప్రధాన మౌలిక సదుపాయాల మంత్రిత్వ శాఖలకు బడ్జెట్ కేటాయింపులలో 10 శాతం పెరుగుదల, సాధారణం కంటే ఎక్కువ రుతుపవనాలు వ్యవసాయ లాభదాయకతను పెంచుతాయని, తద్వారా గ్రామీణ గృహ డిమాండ్ పెరుగుతుందని క్రిసిల్ ఇంటెలిజెన్స్ నివేదిక తెలిపింది.దేశీయ సిమెంట్ డిమాండ్‌లో 29-31 శాతం వాటా కలిగిన మౌలిక సదుపాయాలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కూడా కీలకమైన సిమెంట్ డిమాండ్‌కు అనుగుణంగా ఉంటాయని నివేదిక తెలిపింది. మౌలిక సదుపాయాలలో రోడ్లు అతిపెద్ద వాటాదారుగా ఉన్నాయి, తరువాత రైల్వేలు, నీటిపారుదల, పట్టణ మౌలిక సదుపాయాలు ఉన్నాయి.

## ఎయిర్‌టెల్ చేతికి అదానీ డేటా నెట్‌వర్క్స్ స్పెక్ట్రమ్!

దిల్లీ: ప్రముఖ టెలికాం నెట్‌వర్క్ భారతీ ఎయిర్‌టెల్, తన అనుబంధ సంస్థ భారతీ హెక్సాకామ్ కలిసి అదానీ గ్రూప్‌తో ఒప్పందం చేసుకుంది. అదానీ డేటా నెట్‌వర్క్స్‌కు చెందిన 26 %+ఎఓ% బ్యాండ్‌లోని 400 మెగాహెర్జ్ స్పెక్ట్రమ్‌ను వినియోగించుకునేందుకు డీల్ కుదుర్చుకుంది. తద్వారా ఎయిర్‌టెల్ తన 5జీ సామర్థ్యాలను, నెట్‌వర్క్ కెపాసిటీని పెంచుకోనుంది. నియంత్రణ సంస్థల ఆమోదానికి లోబడి ఈ లావాదేవీ పూర్తి కానుంది. ఈ డీల్‌కు సంబంధించిన ఆర్థిక వివరాలు తెలియరాలేదు.

2022లో నిర్వహించిన స్పెక్ట్రమ్ వేలంలో అదానీ డేటా నెట్‌వర్క్స్ 400వీష్ట్రఓ స్పెక్ట్రమ్‌ను రూ.212 కోట్లకు దక్కించుకుంది. మొత్తం ఆరు సర్కిళ్ల పరిధిలో ఉన్న ఈ స్పెక్ట్రాన్ని డీల్‌లో భాగంగా ఎయిర్‌టెల్ వినియోగించుకోనుంది. గుజరాత్ (100 వీఎఓ), ముంబయి (100 వీఎఓ), ఆంధ్రప్రదేశ్ (50 వీఎఓ), రాజస్థాన్ (50 వీఎఓ), కర్ణాటక (50 వీఎఓ), తమిళనాడు (50 వీఎఓ)లోని స్పెక్ట్రమ్‌ను ఎయిర్‌టెల్ వాడుకోనుంది. అదనపు స్పెక్ట్రమ్ వల్ల అధిక వేగంతో కూడిన డేటాను వినియోగదారులకు అందించడంతో పాటు, నెట్‌వర్క్ సామర్థ్యాన్ని మరింత పెంచుకుని నాణ్యమైన సేవలను యూజర్లకు అందించడంలో ఎయిర్‌టెల్‌కు ఇది దోహదపడుతుంది.

# 28 నుంచి ఏథర్ ఎనర్జీ ఐపీఓ.. ఈ ఏడాదికిదే తొలి పబ్లిక్ ఇష్యూ!



మార్కెట్ ఒడుదొడుకుల నేపథ్యంలో మదుపర్లు ఐపీఓ అనే పదం విని చాలా రోజులే అయ్యింది. గడిచిన రెండున్నర నెలలుగా ఐపీఓల సందడే దాదాపు కనుమరుగైంది. ఈ నేపథ్యంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ ఐపీఓకు సిద్ధమైంది. ఏప్రిల్ 28 నుంచి దీని సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కానుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మెయిన్ బోర్డు నుంచి పబ్లిక్ ఆఫర్‌కు వస్తున్న తొలి ఐపీఓ ఇదే కావడం గమనార్హం.

ఏథర్ ఎనర్జీ సంస్థ ఈ పబ్లిక్ ఇష్యూలో తాజా షేర్ల జారీ ద్వారా రూ.2,626 కోట్లు సమీకరించనుంది. వాస్తవానికి రూ.3,100 కోట్లు సమీకరించాలని తొలుత లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో పాటు 1.1. కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు. ప్రమోటర్లు, వాటాదారులు తమ వాటాలను ఆ మేర తగ్గించుకోనున్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మహారాష్ట్రలోని ద్విచక్ర వాహన ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రుణాన్ని తగ్గించుకునేందుకు కంపెనీ వినియోగించుకోనుంది. కొంత మొత్తాన్ని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సామర్థ్యాలు పెంచుకోవడానికి వినియోగించబోతోంది.

# రామ్‌దేవ్ బాబా వ్యాఖ్యలు షాక్‌కు గురిచేశాయి: దిల్లీ హైకోర్టు



యోగా గురువు రామ్‌దేవ్ బాబాపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. హమ్‌దార్ద్ పానీయం విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలు ఏమాత్రం సమర్థనీయం కావని పేర్కొంది. కొన్ని రోజుల క్రితం హమ్‌దార్ద్ షర్బత్ గురించి రామ్‌దేవ్ బాబా పరోక్షంగా తీవ్ర ఆరోపణలు చేశారు. దానిని కొనుగోలు చేయడం వల్ల వచ్చే లాభాలను కంపెనీ వేరొక వర్గానికి చెందిన నిర్మాణాలు చేపట్టేందుకు ఉపయోగిస్తోందన్నారు. "అదే ఈ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చు" అంటూ రామ్‌దేవ్ మాట్లాడారు. దానికి సంబంధించిన వీడియో వివాదాస్పదమైంది. ఈ క్రమంలో హమ్‌దార్ద్ కంపెనీ దిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. వెంటనే ఆ వీడియోను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది.

హమ్‌దార్ద్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. ఇది ఆ సంస్థ ఉత్పత్తిని అగౌరవపరచడం కంటే తీవ్రమైందని, అవి ద్వేషపూరిత వ్యాఖ్యల కిందికే వస్తాయని వాదించారు. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. "ఈ వ్యాఖ్యలు కోర్టు అంతరాత్మను షాక్‌కు గురిచేశాయి. ఇలాంటి వ్యాఖ్యలు ఎంతమాత్రం సమర్థనీయం కాదు" అని తీవ్రంగా స్పందించింది.

గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా , ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని వారు కోర్టుకు విన్నవించారు. ఆ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

# ఆరో రోజూ లాభాల్లో సూచీలు



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా ఆరో రోజూ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. మన సూచీలు రాణించాయి. ముఖ్యంగా ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్ షేర్ల అండతో మన సూచీలు లాభాల్లో ముగిశాయి. గడిచిన ఆరు ట్రేడింగ్ సెషన్లలో సెన్సెక్స్ దాదాపు 6వేల పాయింట్ల మేర పెరిగింది. 80 వేల మార్కుకు చేరువవుతోంది.

సెన్సెక్స్ ఉదయం 79,728.39 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 79,408.50) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 79,824.30 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 187 పాయింట్ల లాభంతో 79,595.59 వద్ద ముగిసింది. నిఫ్టీ 41.70 పాయింట్ల లాభంతో 24,167.25 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.19గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, హిందుస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఎటర్నెల్ (జొమాటో) షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్స 3,477 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## బిగ్ బ్యాటరీ, కర్వ్ డిస్‌ప్లేతో వివో కొత్త 5జీ ఫోన్

ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో కొత్త 5జీస్మార్ట్‌ఫోన్‌ను లాంచ్ చేసింది. టి సిరీస్‌లో వివో టి4 5జీ పేరిట దీన్ని కంపెనీ లాంచ్ చేసింది. బిగ్ బ్యాటరీ, ఫాస్ట్ ఛార్జింగ్, కర్వ్ డిస్‌ప్లేతో ఈ ఫోన్ వస్తోంది. ఫోన్ ధర, ఫీచర్లతో పాటు అమ్మకాల వివరాలు ఇప్పుడు చూద్దాం..

వివో టి4 5జీ 6.77 అంగుళాల ఫుల్ హెచ్‌డీం అమోలెడ్ క్వాడ్ కర్వ్‌డ్ డిస్‌ప్లేతో వస్తోంది. 120%ఎఓ% రిఫ్రెష్ రేటు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్‌తో తీసుకొచ్చారు. స్నాప్‌డ్రాగన్ 7ఎస్ జనరేషన్ 3 ప్రాసెసర్‌ను అమర్చారు. ఆండ్రాయిడ్ 15తో కూడిన ఫన్‌టచ్ ఓఎస్ 15 ఉన్నాయి.

వెనుక వైపు 50 ఎంపీ కెమెరా, 2 ఎంపీ సెకండరీ కెమెరా ఉన్నాయి. ముందువైపు 8 ఎంపీ కెమెరా ఇచ్చారు. ఇక బ్యాటరీ విషయానికొస్తే ఇందులో 7,300 %హొష్ట్ర% బ్యాటరీ ఉంది. 90%ఔ% ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్, ఐపీ65 రేటింగ్‌తో వస్తోంది.

ఈ ఫోన్ మొత్తం మూడు వేరియంట్లలో లభిస్తుంది. 8జీబీం128జీబీ వేరియంట్ ధర రూ.21,999, 8జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.23,999బీ 12జీబీం256జీబీ వేరియంట్ ధర రూ.25,999గా కంపెనీ నిర్ణయించింది. ఎమరాల్డ్ బ్లేజ్, ఫాంటమ్ గ్రే రంగుల్లో లభిస్తుంది. ఫ్లిప్‌కార్ట్, వివో ఇండియా ఇ-స్టోర్‌తో పాటు ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో కొనుగోలు చేయొచ్చు.

# అమెజాన్, వాల్‌మార్ట్ కోసం భారత్‌పై అమెరికా ఒత్తిడి!




దేశీయంగా దాదాపు 125 బిలియన్ డాలర్ల ఈకామర్స్ మార్కెట్లో తమ సంస్థల పట్టు పెంచేందుకు భారత్ పై అమెరికా ఒత్తిడి తెస్తోంది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక ఓ కథనంలో పేర్కొంది. న్యూదిల్లీపై దాదాపు 26శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఈ చర్చలో ఈకామర్స్ అంశం కూడా వచ్చింది.

2006 నుంచి భారత్ దేశీయ మార్కెట్లను తమ కంపెనీలకు తెరిపించేందుకు అమెరికా ప్రయత్నిస్తోంది. కానీ, దీనికి తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటోంది. ఇక దీనికితోడు భారత్‌లోని విదేశీ ఈకామర్స్ వేదికలు తరచూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ తనిఖీలకు లక్ష్యంగా మారుతున్నాయని ఆయా కంపెనీలు చెబుతున్నాయి.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కోసం విస్తృతస్థాయిలో జరుగుతున్న సదస్సుల్లో ఈకామర్స్ రంగంలోని అన్ని సంస్థలకు సమాన అవకాశాలు, పరిస్థితులు కల్పించే అంశంపై చర్చ జరిగింది. తాజాగా భారత్ పర్యటనలో ఉన్న అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ చర్చలపై స్పందిస్తూ.."ఇరుపక్షాల ప్రయోజనాలను కాపాడేలా చెప్పుకోదగ్గ పురోగతి సాధించాం. ఇంధన, రక్షణ, వ్యూహాత్మక టెక్నాలజీల రంగంలో సహకారాన్ని బలోపేతం చేసుకొంటాం" అని పేర్కొన్నారు.

వాల్‌మార్ట్ అధినేత మెక్‌మిలన్ కొన్నాళ్ల క్రితం అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా భారత్‌లో ఈ కామర్స్ కంపెనీలకు ప్రభుత్వం విధించిన నిబంధనలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. భారత్‌లో ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యం వాల్‌మార్ట్ చేతిలో ఉన్న విషయం తెలిసిందే. భారత్‌లో ప్రైస్ ఓపెన్ విధానం అమలుచేయాలని ఒత్తిడి చేస్తోంది. దీంతోపాటు.. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సంస్థలు దేశీయ రిటైల్ దిగ్గజమైన రిలయన్స్‌తో పోటీపడాలని బలంగా భావిస్తున్నారు.

భారత్‌లో విదేశీ ఈకామర్స్ సంస్థలు కేవలం ఇతరులు తయారుచేసిన వస్తువులను కస్టమర్లకు విక్రయించడానికే వినియోగించాలన్న నిబంధన ఉంది. అదే భారత్‌కు చెందిన కంపెనీలు తయారుచేసిన వస్తువులు సొంత ప్లాట్‌ఫామ్‌ల్లో విక్రయించుకొనే అవకాశం ఉంది. దీనిని టారీఫేతర అడ్డంకిగా అమెరికా ఆరోపిస్తోంది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో పరిమితిని కూడా ఇలానే పోలుస్తుంది.

ఈనేపథ్యంలో భారత్‌తో చర్చల సమయంలో తమ దేశ ఈకామర్స్ దిగ్గజాలను అమెరికా చాలా జాగ్రత్తగా సమన్వయం చేసుకొంటోందని ఈ విషయంతో సంబంధం ఉన్నవారు చెప్పినట్లు ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొంది. ఈ క్రమంలోనే భారత ఈకామర్స్ మార్కెట్‌ను తమ సంస్థలు మరింతగా తెరవాలని న్యూదిల్లీపై ఒత్తిడి తీసుకొస్తోంది. "విదేశీ పెట్టుబడులు దేశంలోకి రావడం స్వాగతించదగిన విషయమే. కానీ, మూల్యంగా భారత రిటైల్ మార్కెట్‌ను ఇష్టానుసారం మార్చేసి.. చిరు వ్యాపారుల ప్రయోజనాలను దెబ్బతీయడం కాదు" అని కన్ఫడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్‌వాల్ పేర్కొన్నారు.

2013లో భారత్‌లో అడుగుపెట్టిన నాటినుంచి అమెజాన్ ఇండియా వరుసగా తన పట్టు పెంచుకొంటూ వస్తోంది.

# ఇలా వండి తింటే బరువు పెరగరు..







అన్నం వండడం.. ఇది వండడానికి కూడా ఓ పద్ధతి ఉంటుందా అంటే ఉందంటున్నారు నిపుణులు. అదేంటో తెలుసుకోండి. అన్నం ఇలా వండి తింటే బరువు పెరగరు.. మరెన్నో లాభాలు.. బియ్యంలో చాలా రకాలు ఉంటాయి. ఒక్కో రకానికి ఒక్కో ప్రత్యేక రుచితో పాటు పోషక విలువలు ఉంటాయి. ఈ అన్నం తింటే ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉంటాయి. అయితే, ఇవి మనం ఎలా వండాం.. ఎలా తిన్నామనేదానిపై కూడా ఆధారపడి ఉంటుంది. కాబట్టి, అన్నం సరిగ్గా ఎలా వండాలో కూడా తెలుసుకోండి..

అన్నం.. కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు అన్నం తినకూడదని అనుకుంటారు. కానీ, ఆయుర్వేద డాక్టర్ చైతాలీ రాథోడ్ ఇదే విషయంలో బరువు తగ్గడం, షుగర్, థైరాయిడ్, పిసిఓడి వంటి సమస్యలు ఉన్నప్పటికీ అన్నం తినొచ్చని చెబుతున్నారు. అందుకోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

బియ్యంలోని పోషకాలు.. అన్నం సరిగ్గా వండి తింటే బియ్యం గరిష్ఠ ప్రయోజనాలు పొందొచ్చు. అది ఎలా వండాలో సరైన పద్ధతి, అన్నం తినడం వల్ల కలిగే లాభాలు తెలుసుకోవాలి. బియ్యం కార్బోహైడ్రేట్స్‌కి మంచి మూలం. ఇవి శరీరానిక శక్తిని అందిస్తాయి. గ్లూటెన్ రహితమైనది, ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, బి విటమిన్స్ వంటి అనేక ముఖ్య పోషకాలను కలిగి ఉంటుంది. అంతేకాకుండా తక్కువ సోడియం కంటెంట్ ఉంటుంది. బియ్యం ఫైబర్‌కి మూలం. జీర్ణక్రియకి హెల్ప్ అవుతుంది. రక్తంలో చక్కెరని కంట్రోల్ చేస్తుంది.

ఎలా వండాలి.. బియ్యాన్ని వండే ముందు వాటిని డ్రై రోస్ట్ చేయాలి. ఇలా రైస్‌ని స్టోర్ చేసి స్టోర్ కూడా చేస్తుంది. దీని వల్ల రుచి పెరగడమే కాకుండా స్టార్చ్ కూడా తగ్గుతుంది. అన్నం మొత్తగా కాకుండా పొడిపొడిగా వస్తుంది.

ఉడికించడం.. వేయించిన బియ్యాన్ని 1 కప్పు రైస్‌కి 4 కప్పుల నీరు పోసి 1 టేబుల్ స్పూన్ ఆవు నెయ్యి కొద్దిగా ఉప్పు వేసి ఉడికించండి. అన్నం ఉడికిన తర్వాత ఎక్కువగా ఉన్న నీటిని తీసేయాలి. వీటిని మీరు గంజిలా తాగడం, లేదా సూప్స్‌లా చేసుకోవచ్చు. అన్నాన్ని పప్పులు, కూరగాయలతో ఎంజాయ్ చేయొచ్చు.

ఇవి మరువొద్దు.. ఇలా అన్నం వండి తింటే బరువు పెరగరు. ఎలాంటి సమస్యలు రావు. అయితే, ఒక్కటి గుర్తుపెట్టుకోండి. తక్కువగా తిన్నప్పుడు మాత్రమే ఈ లాభాలు. ఎక్కువగా తింటే ఎలాంటి లాభాలు ఉండవు. ఆవు నెయ్యి కలపడం వల్ల పోషకాలు పెరుగుతాయి. కాబట్టి అస్సలు మరవకండి.

# మచ్చలు, పిగ్మంటేషన్







ముఖంపై మచ్చలు ఉంటే చూడ్డానికి బాగోదు. అలాంటి సమస్యల్ని దూరం చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

ఎర్రకందిపప్పుని ఇలా ప్యాక్ వేస్తే ముఖంపై మచ్చలు, పిగ్మంటేషన్ మాయం..

పిగ్మంటేషన్.. దీని కారణంగా ముఖంపై మచ్చలు ఏర్పడతాయి. ఈ సమస్య రావడానికి చాలానే కారణాలు ఉన్నాయి. ఎండలో ఎక్కువగా ఉండడం వల్ల కూడా ట్యాన్ ఎక్కువగా ఏర్పడి పిగ్మంటేషన్ ఏర్పడుతుంది. ఈ సమస్య దూరమవ్వడానికి చాలా ఇంటి చిట్కాలు ఉన్నాయి. అందులో భాగంగా ఎర్ర కందిపప్పుని వాడడం వల్ల మచ్చలు, ట్యాన్ దూరమవుతుంది.

ఎర్రకందిపప్పు.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో ఎర్ర కందిపప్పు బాగా హెల్ప్ చేస్తుంది. ఇందులో సహజ బ్లీచింగ్ ఏజెంట్స్‌ని కలిగి ఉంటుంది. దీనిని రాయడం వల్ల ముఖంపై నల్ల మచ్చలు దూరమవుతాయి. అంతేకాకుండా మంచి రంగు కూడా వస్తుంది. దీనిని రాస్తే డార్క్ స్పాట్స్, పిగ్మంటేషన్ దూరమై స్కిన్ మెరుస్తుంది.

పాలు.. చర్మ ఆరోగ్యాన్ని కాపాడడంలో పాలు కూడా మేలు చేస్తాయి. ఇవి మంచి క్లెన్సర్ అని చెప్పొచ్చు. ఇందులో మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. వీటి వల్ల చర్మ రంగు మెరుగ్గా ఉంటుంది. లాక్టిక్ ఆమ్లం ఈ ప్రయోజనాన్ని అందిస్తుంది. పాలు చర్మాన్ని మెరిసేలా చేస్తుంది.

ఏం చేయాలంటే..

ఈ రెండింటిని కలిపి ప్యాక్‌లా చేయాలంటే ముందుగా కొద్దిగా ఎర్ర కందిపప్పు తీసుకుని పాలలో నానబెట్టాలి. ఓ రెండు గంటల తర్వాత గ్రైండ్ చేయాలి. ఇది ప్యాక్‌లా తయారవుతుంది. దీనిని ముఖానికి అప్లై చేస్తే నల్ల మచ్చలు తగ్గి స్కిన్ ట్యాన్ మెరుగ్గా ఉంటుంది.

పెరుగు.. కొంత మందికి పాలు చర్మానికి సెట్ అవ్వవు. అలాంటివారు పెరుగు, మజ్జిగని కూడా వాడొచ్చు. పెరుగులోనూ బ్లీచింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి కూడా చర్మ రంగు మెరుగ్గా చేసి నల్ల మచ్చలు, ట్యాన్‌ని దూరం చేస్తాయి. పెరుగులోని లాక్టిక్ యాసిడ్ ట్యాన్‌ని దూరం చేస్తుంది.

# పెదవులు పగిలాయా..







శీతాకాలంలో ఎంత కేర్ తీసుకున్నా పెదవులు పగులుతూ ఉంటాయి. వాతావరణం చల్లగా ఉండటం, చలిగాలుల కారణంగా పెదవులు పొడిబారి.. పగులుతుంటాయి. విటమిన్ లోపం, శరీరంలోని తేమ శాతం తగ్గడం, పొగతాగడం, అలాగే పెదవులను తరచూ నాలుకతో తడి చేసుకుంటూ ఉండటం వల్ల కూడా పెదాలు పగులుతాయి. పగిలిన పెదవులు తిరిగి మృదువుగా మారాలంటే.. కొన్ని ఇంటి చిట్కాలు సహాయపడతాయి.

కలబంద రాయండి.. పగిలిన పెదవులు తిరిగి మృదువుగా మారడానికి కలబంద ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. మీ పెదవులు పగిలితే.. కలబంద గుజ్జును పెదవులకు అప్లై చేయండి. దీనిలోని పాలీశీకరైడ్లు.. గాయాన్ని నయం చేస్తాయి. కలబంద గుజ్జును పెదాలకు అప్లై చేసి అరగంట పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాతా.. నీటితో శుభ్రం చేసుకోండి. ఇలా రోజూ చేస్తే.. పెదవులు మృదువుగా మారతాయి.


వెన్నతో.. పెదాల పగుళ్లకు వెన్నను మించిన పరిష్కారం లేదు. సమస్య తగ్గడంతో పాటు...అధరాలు లేత గులాబీ రంగులో మెరిసిపోతాయి. చెంచా వెన్నకు చిటికెడు పంచదార యాడ్ చేసి సున్నితంగా స్క్రబ్ చేయాలి. ఇలా కాసేపు చేస్తే... రక్తప్రసరణ సక్రమంగా జరిగి పెదాలు కాంతిమంతంగా కనిపిస్తాయి. పగుళ్లు తగ్గేవరకు.. ఇలా వెన్న అప్లై చేస్తూ ఉండండి.

తేనె.. మీ పెదవులు పగిలితే.. తేనె మంచి మెడిసిన్‌లా పనిచేస్తుంది. రెండు చుక్కల తేనె తీసుకొని పెదాలపై మృదువుగా మర్దనా చేయాలి. ఇందులోని యాంటీమైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పగుళ్లు, ఇన్‌ఫెక్షన్లు రాకుండా చేస్తాయి.

కొబ్బరి నూనె.. దీన్ని రోజూ పెదాలకు రాస్తూ ఉంటే మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది ఇన్‌ఫెక్షన్‌లను నివారించి, పగుళ్ల నుంచి రక్షిస్తుంది.

నువ్వులు నూనె.. నువ్వుల నూనెను కాస్త వేళ్లకు అద్దుకుని పెదాలకు రాసి, మృదువుగా మర్దన చేయండి. కాస్త జిడ్డుగా అనిపించినా కాసేపటికి పెదాలకు తగిన తేమ అంది.. సమస్య దూరమవుతుంది.

# కడుపునొప్పితో బాధపడుతున్నారా..




పిల్లలకి కడుపు నొప్పి సాధారణం. అలాంటప్పుడు కంగారు పడక కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే సమస్య తగ్గుతుంది. అవేంటో తెలుసుకోండి.

పిల్లలకి ఏదైనా సమస్యలు వస్తే తట్టుకోలేరు. అదే సమస్యని బయటికి చెప్పుకోలేరు. పిల్లలకి ఎక్కువగా కడుపు నొప్పి వస్తుంది. దీనికి చాలా కారణాలు ఉంటాయి. అజీర్ణం వంటి సమస్యల కారణంగా కడుపు నొప్పి, జీర్ణ సమస్యలు వస్తాయి.

వాము.. కడుపునొప్పిని తగ్గించడంలో వాము కూడా చాలా మంచిది. టీ స్పూన్‌లో సగం పరిమాణంలో వాము తీసుకుని గ్లాసు నీటిలో మరిగించి తాగించండి. లేదా పొడి చేసి అంతే పరిమాణంలో మజ్జిగలో కలిపి ఇవ్వాలి.

అల్లం.. కడుపునొప్పిని దూరం చేయడంలో అల్లం బాగా పనిచేస్తుంది. చాలా మంది నిమ్మరసంతో అల్లాన్ని కలిపి తాగుతారు. అయితే, పిల్లలకి నిమ్మరసం అంత మంచిది కాదు. కాబట్టి, అల్లాన్ని మెత్తగా పేస్టు చేసి దానిని ఉండలుగా చేసి మింగేలా చూడండి. లేదా రసాన్ని తీసి కొంచెం తేనెతో కలిపి పిల్లలకి ఇవ్వొచ్చు. దీనివల్ల కడుపు నొప్పి తగ్గుతుంది. అల్లం తీసుకునేటప్పుడు అతిగా ఇవ్వకూడదు. గుండెల్లో మంట వస్తుంది.

జాజికాయ.. జాజికాయలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. ముఖ్యంగా జీర్న సమస్యల్ని దూరం చేయడంలో జాజికాయ హెల్ప్ చేస్తుంది. జాజికాయని వేయించి మెత్తగా పొడిచేసి కొద్ది పరిమాణంలో పిల్లలకి తేనెతో కలిపి ఇస్తే జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇలా చేస్తే పిల్లలకి విరోచనాలు, త్రేన్పులు, కడుపులో సమస్యలు దూరమవుతాయి. తేనెలో నానబెట్టిన జాజికాయ గుజ్జుని పిల్లలకి పట్టొచ్చు. తేనె వద్దనుకుంటే గోరువెచ్చని నీటిలో కలిపి ఇవ్వొచ్చు.

ఇంగువ.. ఇంగువ కూడా జీర్ణ సమస్యల్ని దూరం చేయడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, కడుపు నొప్పి ఉంటే ఈ పొడిని వేడి నీటిలో కలిపి పిల్లల బొడ్డు చుట్టూ రాయాలి. ఇలా చేస్తే కడుపు నొప్పి తగ్గుతుంది.

ఇవి కూడా.. కొన్ని సార్లు ఆహారం పడకపోయినా కూడా జీర్ణ సమస్యలు వస్తాయి. అందుకే, త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని పిల్లలకి ఇవ్వాలి. పండ్లు, కూరగాయలు ఇవ్వాలి. అదే విధంగా, నీరు త్రాగడం, సరైన ఆహారం ఇవ్వాలి. ఇవి చేసినా కడుపునొప్పి తగ్గకపోతే వెంటనే డాక్టర్స్‌ని కలవాలి.

# దానిమ్మ తింటే ఈ సమస్యలు దూరం..





చూడగానే ఎర్రగా నోరూరించే పండు దానిమ్మ. ఈ పండుని తినడానికి చాలా మంది ఇష్టపడతారు. పెరుగన్నం, సలాడ్స్, జ్యూస్ వరకూ వీటిని ఎన్నో రకాలుగా తీసుకోవచ్చు. వీటిని తీసుకోవడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.

దానిమ్మలోని పోషకాలు.. కేలరీలు 234, ప్రోటీన్ 4.7గ్రా, కొవ్వు 3.3 గ్రా, కార్బోహైడ్రేట్స్ 52 గ్రా, ఫైబర్ 11.3 గ్రా, వీటితో పాటు విటమిన్ సి, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియంలు ఉన్నాయి. ఇవన్నీ ఆరోగ్యానికి చాలా మంచిది. తక్కువ కేలరీలు, కొవ్వు ఎక్కువగా ఉంటాయి. ఇందులో పీచు, విటమిన్స్, మినరల్స్ ఎక్కువగా ఉంటాయి. దానిమ్మ పండ్లని ఎక్కువగా తీసుకుంటే ఈ పోషకాలన్నీ అందుతాయి.

క్యాన్సర్‌ని తగ్గించే గుణాలు ఈ పండులో క్యాన్సర్‌ని నిరోధించే లక్షణాలు ఉన్నాయి. దానిమ్మ రసం తీసుకుంటే ప్రొస్టేట్ క్యాన్సర్ తగ్గుతుందని చెబుతున్నారు నిపుణులు.

గుండె సమస్యలు దూరం.. ఈ పండు తింటే గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక శారీరక సమస్యల్ని దూరం చేస్తాయి. దానిమ్మలో దీర్ఘకాలిక సమస్యలు దూరమవుతాయి.ఈ పండు తింటే బాడీలో మంట తగ్గుతుంది. దానిమ్మలో పాలీఫెనోలిక్ గుణాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దానిమ్మ పండు మూత్రపిండాల పనితీరుని మెరుగ్గా చేస్తుంది. ఇది కిడ్నీల్లో రాళ్ళ సమస్యని తగ్గిస్తుంది. కిడ్నీలో రాళ్ళ సమస్యని దూరం చేయడంలో ఈ పండు చాలా బాగా పనిచేస్తుంది. దానిమ్మ రసం రక్తంలో ఆక్సలేట్స్, కాల్షియం సాంద్రతని తగ్గిస్తుంది. ఇవి ఎక్కువగా ఉంటే కిడ్నీల్లో రాళ్ళు ఏర్పడతాయి. దానిమ్మలో ఎల్లాజిటానిన్స్ అనే యాక్సిడెంట్స్ శరీరంలోని వాపుని తగ్గిస్తాయి. ఇవి బ్రెయిన్ హెల్త్‌కి చాలా మంచిది. దీంతో అల్జీమర్స్, పార్కిన్సన్స్ సమస్యలు దూరమవుతాయి. దానిమ్మ తింట జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఇందులో ప్రీబయోటిక్ అనే బ్యాక్టీరియా ఉంటుంది. అదే విధంగా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఈ పండుని అలానే తినడం చాలా మంచిది. అప్పుడే అందులోని ఫైబర్ అందుతుంది. జ్యూస్ చేస్తే అందులో షుగర్ వేయకుండా ఇవ్వాలి. హైబీపి ఉన్నవారు మెడిసిన్ తీసుకునేవారు డాక్టర్ సలహాతోనే మెడిసిన్ తీసుకోవడం చాలా ముఖ్యం.

# ఎలాంటి బిందీ మంచిదంటే..



బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు.

బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది.


రౌండ్ ఫేస్ కోసం.. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి.

డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి.

చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది.

కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# మొటిమల మచ్చలు తగ్గట్లేదా..



చాలా మందికి మొటిమలు వస్తాయి. అవి వచ్చి తగ్గాక మచ్చలు పడుతుంటాయి. ఇవి అంత త్వరగా తగ్గవు. వీటిని తగ్గించే కొన్ని టిప్స్ గురించి తెలుసుకోండి. చర్మంలో సెబమ్ ఎక్కువగా రావడం వల్ల ముఖంపై మొటిమలు వస్తాయి. ఇవి వచ్చి తగ్గాక మచ్చలు మాత్రం ఓ పట్టాన పోవు. ఇవి నల్లగా మారి హైపర్ పిగ్మంటేషన్‌గా మారతాయి. వీటిని తగ్గించేందుకు కొన్ని టిప్స్ హెల్ప్ చేస్తాయి. అవేంటో తెలుసుకోండి.

దోసరసం.. కీరదోసలో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉన్నాయి. చర్మాన్ని మృదువుగా చేసి పిగ్మంటేషన్‌ని తగ్గిస్తుంది. ఇందుకోసం దోస రసాన్ని దూది సాయంతో మొటిమలు, మచ్చలపై రాస్తే మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.

కొబ్బరి నూనె.. కొబ్బరి నూనె చర్మానికి సహజమైన మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. ఇది సమస్యల్ని తగ్గిస్తుంది. మచ్చలు పోయేలా చేస్తుంది. ఇందుకోసం మచ్చలపై కొబ్బరి నూనె రాసి రాత్రంతా అలానే ఉంచి ఉదయాన్నే క్లీన్ చేయాలి.

పసుపు.. పసుపులో కూడా యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉన్నాయి. ఈ పసుపుని చర్మంపై అప్లై చేస్తే మొటిమలు, మచ్చలు తగ్గుతాయి.

తేనె.. ఇది చర్మంపై నేచురల్ మాయిశ్చరైజింగ్ లక్షణాలను కలిగి ఉంటుంది. దీనిని చర్మంపై అప్లై చేస్తే మొటిమల మచ్చలు తగ్గిపోతాయి. క్లీన్ చేసిన ముఖాన్ని తుడిచి మచ్చలపై తేనె రాయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే మచ్చల్ని తగ్గించుకోవచ్చు.

నిమ్మరసం.. నిమ్మరసంలో సహజ బ్లీచింగ్ గుణాలు ఉన్నాయి. కాబట్టి, ఇది మొండి మచ్చల్ని తగ్గిస్తుంది. సగం చెక్క నుంచి తీసిన నిమ్మరసాన్ని తీసి ఏదైనా ప్యాక్‌లా కలిపి అప్లై చేయాలి. 10 నుంచి 15 నిమిషాల పాటు చల్లని నీటితో క్లీన్ చేయాలి.

అలోవెరా జెల్... అలోవెరా జెల్ ఎన్నో వైద్య లక్షణాలను కలిగి ఉంది. ఇవి చర్మ మంటను తగ్గిస్తాయి. మొటిమలు, మచ్చల్ని తగ్గిస్తాయి. అలోవెరా జెల్ మొటిమలపై రాసి అరగంట ఉంచి చల్లని నీటితో క్లీన్ చేయాలి. ఇలా రెగ్యులర్‌గా చేస్తే మొటిమల మచ్చలు తగ్గుతాయి.

# సమాజం నుంచి డ్రగ్స్‌ను దూరం చేయాలి

**తెలంగాణ ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది**

**పోలీసులు మరింత కఠినంగా వీటిని అణచివేయాలి**

**యాంటీ డ్రగ్స్ డే ర్యాలీలో మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్: డ్రగ్స్ నుంచి భవిష్యత్‌లో సమాజాన్ని కాపాడటానికి తెలంగాణ ప్రభుత్వం సంకల్పం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మాదక ద్రవ్యాల కేసులు వస్తే కఠినంగా వ్యవహరించాల్సిందే అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు జాబ్స్‌తో బిజీగా ఉంటున్నారని.. ఈ క్రమంలో పిల్లలు చెడుకు బానిసలు అవుతున్నారన్నారు. అంతర్జాతీయ డ్రగ్స్ దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నెక్లెస్ రోడ్ జలవిహార్ వద్ద యాంటీ డ్రగ్స్ డే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, సినీ హీరో నిఖిల్ హాజరయ్యారు. డ్రగ్స్ వాడకంపై వ్యతిరేకంగా మంత్రులు, టీజీ న్యాబ్ ఉన్నతాధికారులు షార్ట్ ఫిలింను రిలీజ్ చేశారు. అలాగే డ్రగ్స్ నివారణపై పోస్టర్లను మంత్రులు విడుదల చేశారు. ఈ సంద్భంగా పొన్నం మాట్లాడుతూ.. డ్రగ్స్ ఎవరు తీసుకున్నా ప్రభుత్వానికి , పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. కొద్ది రోజుల క్రితం తెలంగాణ పోలీసులు గోవా వెళ్లి డ్రగ్స్ ముఠా చైన్ కూడా బ్రేక్ చేసినట్లు తెలిపారు. డ్రగ్స్ అమ్మేవారిని సమాజం నుంచి బహిష్కరించాలన్నారు. మాదక ద్రవ్యాలు తెలంగాణలో కనబడవద్దు అనే నినాదంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రపంచంలో తెలంగాణ పోలీస్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రగ్స్ నివారణపై పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. డ్రగ్స్ నివారణే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. డ్రగ్స్‌కు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని మంత్రి కోరారు. వారం రోజుల పాటు డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. కోవిడ్ తర్వాత , కోవిడ్ సమయంలో లాక్ డౌన్ ఎఫెక్ట్‌తో యువత నిర్బంధానికి గురి అయ్యారని.. ఆ సమయంలో ఫ్రెండ్స్ గ్రూప్స్‌గా ఏర్పడి డ్రగ్స్‌కు అలవాటు పడ్డారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డ్రగ్స్ నివారణపై చాలా సీరియస్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నివారణపై ప్రతీసారి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. డ్రగ్స్ అమ్మేవారిని, రవాణా చేసేవారిని గుర్తించి అరెస్ట్ చేస్తున్నామన్నారు. డ్రగ్స్‌కు బానిస అయిన విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. 7, 8 తరగతి స్టూడెంట్స్ కూడా డ్రగ్స్‌కు అలవాటు పడుతున్నారని తెలిపారు. డ్రగ్స్ కంట్రోల్ చేస్తున్న లిస్ట్‌లో తెలంగాణకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని సీపీ ఆనంద్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటే జీవితం సంతోషంగా

ఉంటుందని సినీ హీరో నిఖిల్ అన్నారు. చిన్నపుడు నుంచి సిగరెట్, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం వల్లే తన జీవితం సంతోషంగా ఉందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. జీవితంలో హీరో, డాక్టర్, యాక్టర్, సైంటిస్ట్ అవ్వాలి అంటే ముందుగా ఆరోగ్యంగా ఉండాలని హీరో నిఖిల్ పేర్కొన్నారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యతో పాటు వివిధ కళాశాల విద్యార్థులు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# తెలంగాణ రైజింగ్-2047కు ప్రశంసలు



**నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి**

**సిఎం రేవంత్ రెడ్డికి టోనీ బ్లెయిర్ లేఖ**

హైదరాబాద్: తెలంగాణ రైజింగ్-2047ను ప్రశంసిస్తూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ లేఖ రాశారు. .ఇటీవల దిల్లీ పర్యటన సందర్భంగా టోనీ బ్లెయిర్‌తో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ రైజింగ్ విజన్ 2047గురించి ఆయనకు వివరించిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఐటీ, ట్రిలియన్ డాలర్ల ఎకానమిలో లక్ష్యాల గురించి ఆయనతో చర్చించారు. ఈ నేపథ్యంలో టోనీ ÷-లబెయిర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్, తెలంగాణ మధ్య అవగాహన ఒప్పందం కుదరగా.. రైజింగ్ విజన్ రూపకల్పన, అమలుకు లెటర్ ఆఫ్ ఇంటెంట్‌ను ఇరువైపుల ప్రతినిధులు మార్చుకున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రైజింగ్ 2047 తనను ఆకట్టుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించిన టోనీ ఈ విజన్‌కు సహకరిస్తామని తెలిపారు. తెలంగాణ రైజింగ్-2047పై సీఎం రేవంత్ రెడ్డిని టోనీ ప్రశంసించారు. రే తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశిరచుకున్న 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ, పెట్టుబడుల సాధన, రైతులు, మహిళా, యువ సాధికారిత, మౌలిక వసతుల కల్పన, ఐటీ, ఇతర రంగాల అభివృద్ధి లక్ష్యాలను, చేరుకునే మార్గాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ విజన్ రూపకల్పన

అమలుకు సంబంధించి లెటర్ ఆఫ్ ఇంటెంట్ మార్చుకున్నారు టోనీ బ్లెయిర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఛేంజ్ , తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధులు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లోని స్పష్టత నిర్దేశించుకున్న లక్ష్యాలు ఎంతో ఆకట్టుకున్నాయంటూ టోనీ ప్రశంసలు కురిపించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047లో నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు ఇండియాలోని ప్రతినిధి తెలంగాణ ప్రభుత్వానికి సహకరిస్తారని టోనీ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎంవోకు ఏవైనా సందేహాలు ఉంటే ఎటువంటి సంకోచాలు లేకుండా తమ ÷ఃఎఉఅ భారత ప్రతినిధిని సంప్రదించాలని సీఎం రేవంత్ రెడ్డికి టోనీ÷-లబెయిర్ సూచించారు. తెలంగాణ రైజింగ్ విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు టోనీ÷-లబెయిర్ తెలిపారు.

# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్




**ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి**

**రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ**

**సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**విజయవాడ:** విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు..సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు,అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయిచేయి కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమ్జ్గ÷న్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమ్జ్గ÷న్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయిచేయి కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమ్జ్గ÷న్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్య వాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖర బాబు అన్నారు. ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు: రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు

రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని

పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో

కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అదికారి ఎస్‌ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# అంగుష్టమాత్రుడితో అపర భగీరథుడికి పోలికా..?

## ఏ బేసిన్ ఎక్కడుందో రేవంత్‌కు తెలుసా..? : నిరంజన్‌రెడ్డి



హైదరాబాద్:అంగుష్టమాత్రుడితో..అపర భగీరథుడు కేసీఆర్‌కు పోలికా.. అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఏ బేసిన్ ఎక్కడుందో తెలియదు.. దేవాదుల ఎక్కడుందో తెలియదు.. మరి కేసీఆర్ వచ్చి మీకు ఏం చెప్పాలి. తెలంగాణ ప్రాజెక్టులు, కేంద్రం తీరుపై నిండు శాసనసభలో కేసీఆర్ సమూలంగా వివరించారు.. అప్పుడు నీవున్న పార్టీ సభ నుండి పారిపోయిందని ఎద్దేవా చేశారు. మీరు లేవనెత్తే అంశాలకు శాసనసభలో ఉన్న కేటీఆర్, హరీష్ రావు లేదా గంగుల కమలాకర్, వేముల ప్రశాంత్ రెడ్డిలు సమాధానం ఇస్తారు.. వారు చెప్పే అంశాలకు ప్రజలు కన్విన్స్ అవుతారో లేదో చూద్దాం. మీరు ఎన్ని గంటలు మాట్లాడతారో.. దమ్ముంటే వీళ్లకు కూడా అంతే సమయం మైక్ కట్ చేయకుండా ఇవ్వండి అని చెప్పారు. ఎస్ఎల్‌బీసీ కూలి ఎనిమిది మంది మరణించారు.. వారి శవాలను బయటకు తేలేకపోయారు అయినా మీకు సిగ్గు లేదు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో కేవలం రెండు పిల్లర్లు కుంగితే వాటిని బాగు చేయకుండా కాళేశ్వరం కూలేశ్వరం అని అంటారా కాళేశ్వరం ప్రాజెక్టుల సముదాయం అని చెబితే రాష్ట్రంలో బడి పిల్లలకు కూడా అర్థం అయింది కానీ.. రేవంత్ రెడ్డికి అర్థం కాకుంటే మేము ఏం చేస్తాం.. తెలంగాణ ప్రాజెక్టులకు నీటి లభ్యత లేదు అని అనేకమార్లు చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాశాడు.. మరి ఇప్పుడు ఏపీ ప్రాజెక్టులకు నీళ్లు ఎక్కడి నుండి వస్తాయి..? కేంద్రం ఎందుకు వివక్ష చూపుతుంది.. అకారం కోసం ఆంధ్రప్రదేశ్‌కు అనుమతులు ఇస్తారా? పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి హైడ్రాలజీ అనుమతి తప్ప అన్నీ ఉన్నాయి.. పాలమూరు రంగారెడ్డికి నీటి కేటాయింపులు లేవని కేంద్రం డీపీఆర్ వెనక్కు పంపింది.. మరి సీఎం ఏం చేస్తున్నాడు.. అని నిరంజన్ రెడ్డి నిలదీశారు. విభజన చట్టం ప్రకారం కొత్తగా ఏ ప్రాజెక్టు కట్టినా అపెక్స్ కౌన్సిల్ సమావేశం అనుమతి తీసుకోవాలని చెప్పింది.. కానీ అసలు సమావేశమే ఏర్పాటు చేయకుండా రూ.82 వేల కోట్లతో గోదావరి బనకచర్లకు అనుమతులు ఎందుకు కేంద్రం ఆ ప్రాజెక్టుకు నిధులు సమకూర్చడం వెనక అసలు వ్యవహారం కేంద్రంలో చంద్రబాబు మద్దతు ఇవ్వడమే కారణం కాదా బనకచర్ల ప్రాజెక్టును కేంద్రం తిరస్కరించాలి.. దానికి ఎలాంటి అనుమతులు కేంద్రం ఇవ్వకూడదు. దానికి ఎలాంటి అనుమతులు వచ్చినా తెలంగాణకు శాశ్వత ప్రమాదం తప్పదు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతులను అడ్డుకోవాలి. కేసీఆర్ మీద, కాళేశ్వరం మీద మాట్లాడడం మానేసి బనకచర్ల అనుమతుల మీద కేంద్రంతో పోరాడాలి. ఒక్కసారైనా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తాన్ని సీఎం, మంత్రులు పూర్తిగా పరిశీలించారా అసలు నీళ్లు ఎలా పారుతాయో వీరికి తెలుసా అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలలో 90 శాతం పనులు పూర్తయ్యాయి.. కనీసం పది శాతం పనులు పూర్తి చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారు.. పాలమూరు బిడ్డనని చెప్పుకుంటూ ఎందుకు పూర్తి చేయడం లేదు. ఈ ప్రభుత్వం చివరిదశలో నీళ్లిచ్చి కేసీఆర్ పెండింగ్ పెడితే మేము పూర్తి చేశాం అని చెప్పుకునే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. తండ్రి చనిపోతే దినవారాలకు నీళ్లు లేవని శాసనసభ సాక్షిగా రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు రికార్డులలో ఉన్నాయి.. ఆ దుస్థితికి కారణం కాంగ్రెస్ పార్టీనే.. అప్పుడు రేవంత్ తెలుగుదేశం పార్టీలో ఉన్నాడు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కింద కాంగ్రెస్ పార్టీ నీళు ఇచ్చింది కేవలం 13 వేల ఎకరాలకే.. కేసీఆర్ హయాంలో దానిని 4 లక్షల ఎకరాలకు పైగా సాగునీళ్లు ఇచ్చాం.. కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.5789 కోట్లు ఖర్చయ్యాయి.. అందులో రూ.4 వేల కోట్లు కేసీఆర్ హయాంలోనే ఖర్చయ్యాయి. పైసలు ఖర్చు చేసిన ప్రతిసారీ కాంగ్రెస్ మీద బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ అభాండాలు మోపలేదు.. సీఎం స్థానంలో ఉంటూ నిత్యం కేసీఆర్‌ను ఆడిపోసుకోవడం శోచనీయం. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యమంలో కేసీఆర్ తనను నిత్యం దూషించిన వారిని కూడా అక్కున చేర్చుకున్నారు.. అది నిజమైన నేతల లక్షణం అని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో వెలుగులోకి కొత్త విషయాలు

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకు కొత్త విషయాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. తాజాగా 2023 నవంబర్ 15 నుంచి నవంబర్ 30 వరకు భారీగా ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఏకంగా 4013 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ చేసినట్లుగా ప్రణీత్ రావు అండ్ టీమ్ అంగీకరించారు. అందులో 618 మంది పొలిటికల్ లీడర్ల ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు తెలుస్తోంది. 618 మందిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ఐఏఎస్, ఐపీఎస్ , పారిశ్రామిక వేత్తలు, జర్నలిస్టులు ఉన్నారు. రేవంత్ రెడ్డి ఆయన కుటుంబ సభ్యులు, బండి సంజయ్ ఆయన కుటుంబ సభ్యులు, ఈటెల రాజేందర్ ఆయన కుటుంబ సభ్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన కుటుంబ సభ్యులతో పాటు అనుచరుల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు గుర్తించారు. త్వరలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, మాజీ ఎమ్మెల్యే కేవెస్ రత్నం , మర్రి శశిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి , మర్రి జనార్ధన్ రెడ్డి, తాటి కొండ రాజయ్యలకు సిట్ నోటీసు ఇవ్వనుంది. ఐఏఎస్‌లు రోనాల్డ్ రాస్, గౌతంల ఫోన్లు కూడా ట్యాపింగ్ అయ్యాయి. మొత్తం 618 మంది స్టేట్‌మెంట్లను కూడా పోలీసులు రికార్డ్ చేయనున్నారు. ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్ రికార్డింగ్‌లు పూర్తి అయ్యాయి. ఇప్పటి వరకు కేవలం 2023 నవంబర్ నెలకు సంబంధించిన ఫోన్ ట్యాపింగ్ డాటా మాత్రమే విచారణ అధికారుల వద్ద ఉంది. మిగిలిన డాటా మొత్తం కూడా ధ్వంసం అయిన విషయం తెలిసిందే. 618 మంది ఫోన్ల ట్యాపింగ్‌కు సంబంధించి ఆధారాలను బట్టి ఇప్పటి వరకు 228 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేయగా.. మరికొంత మంది స్టేట్‌మెంట్లను కూడా రికార్డు చేయనుంది సిట్. ఇంతటి సంచలనమైన కేసును సీబీఐకు అప్పగించాలని, సీబీఐ విచారణలోనే అసలు వాస్తవాలు బయటకు వస్తాయని బీజేపీ డిమాండ్ చేస్తోంది. ఈ కేసులో ఎవరి పాత్ర ఉన్నా వదిలిపెట్టేది లేదని, విచారణలో ఎవరి ప్రమేయం ఉన్నా అరెస్ట్ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. అయితే ఇప్పటి వరకు అధికారుల వరకు మాత్రమే విచారణ, అరెస్ట్‌లు జరుగగా.. అధికారుల వెనక ఉన్న అప్పటి బీఆర్ఎస్ నేతలు ఎవరనేది మాత్రం దర్యాప్తులో వెల్లడి కావాల్సి ఉంది. మరోవైపు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, డీసీసీ లీగల్ సెల్ చైర్మెన్ దేవరాజు గౌడ్‌కు సిట్ బృందం నుంచి ఫోన్ వచ్చింది. దీంతో ఈరోజు బుధవారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, ఆయన పీఏ కరుణాకర్ రెడ్డి, డ్రైవర్ అశోక్, కాంగ్రెస్ నాయకులు అరవింద్ సిట్ ముందు వాంగ్మూలం ఇవ్వనున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి సీఎం కేసీఆర్, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి నుంచి పోటీ చేసిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ సోదరుడు కొండల్ రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పలుమార్లు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఇంటిపై పోలీసుల రైడింగ్ కూడా జరిగింది.

# అప్రకటిత ఎమర్జెన్సీలో మన ప్రజాస్వామ్యం!

ఎమర్జెన్సీ చీకటి రోజులు పోయాయి. 50 ఏళ్ల క్రితం నాటి ఘటనలు తలచుకుంటూ నాటి ప్రధాని ఇందిరను దునుమాడుతున్నారు. అప్పటికీ ఇప్పటికీ పెద్దగా తేడా కనిపించడం లేదు. ఎమర్జీన్సీలో లేము అన్నదే కనిపిస్తుంది తప్ప..ప్రజలు అప్రకటిత ఎమర్జెన్సీలో కాలం గడుపుతున్నారు. ప్రస్తుత పాలకుల్లో ఇది బాగా కనిపిస్తోంది. పార్లమెంటులో సమస్యలపై చర్చ ఉండదు. వారు తీసుకున్న నిర్ణయాలే అమలవుతాయి. ఇష్టానుసారం ఎన్‌కౌంటర్లతో నక్సల్స్‌ను తుదముట్టించే నిరంకుశ విధానం నడుస్తోంది. అర్బన్ నక్సల్స్ పేరుతో మేధావులు గళమెత్తకుండా చేస్తున్నారు. విమర్శలను తట్టుకునే స్థితిలో నేటి పాలకులు లేరు. విపక్షాలు కూడా అధికారమే పరమావధిగా ఎత్తులు వేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో ఇదో గేమ్. ధరలు తగ్గించాలని అడగవద్దు, ఉద్యోగాలు కావాలని రోడ్డెక్కవద్దు. చదువులు కావాలని కోరుకోవద్దు. మంచి ఆరోగ్యం కావాలని డిమాండ్ చేయవద్దు. జిఎస్టీ వాతలు తగ్గించాలని ఎలుగెత్తకూడదు. వారి దయా దాక్షిణ్యాల మేరకు బతకాల్సిన దుస్థితిలో భారత ప్రజాస్వామ్యం నడుస్తుందని గుర్తించాలి. పాలకులు మాత్రమే మంచి జీవితం గడుపుతున్నారు. విమానాల్లో తిరుగుతున్నారు. ప్రజలు మాత్రం నేటికీ అర్ధాకలి, నిరుద్యోగం తదితర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఎమర్జెన్సీని నిందిస్తూ మనం సాధించిన ప్రగతి ఏమిటో నేతలు చర్చించాలి. నేటికీ అధికార పక్షం, విపక్షం తమకు తోచిన విధంగా నిరంకుశ విధానాలే అవలంబిస్తున్నాయి తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. అందుకే ప్రస్తుతం దేశంలో కొత్తగా చీకటి రోజులు తాండవిస్తున్నాయి. నేతలు తమ నిరంకుశ విధానాలతోనే నేటికీ రాజ్యమేలుతున్నారు. పేరుకే ప్రజాస్వామ్యంగా మనమంతా ఘనంగా చెప్పుకుంటున్నా.. స్వేచ్ఛగా బతికే పరిస్థితి లేదు. స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేవు. ప్రభుత్వాలను విమర్శించే అవకాశం ఉండడం లేదు. ప్రభుత్వాలను విమర్శించే వేదిక లేకుండా పోయింది. పత్రికలు బాకాలుగా మారాయి. ప్రజా ఉద్యమాలను అణచివేయడంలో ఇందిరను మించి పోయారు. ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ వల్ల కేవల రాజకీయ నాయకులే జైలుకు వెళ్లారు. ఇది తప్పే. ఎమర్జెన్సీ చీకటి రోజులను నిందించాల్సిందే. కేవలం తన పదవిని కాపాడు కునేందుకు ఇందిర ఎమర్జెన్సీ అస్త్రాన్ని ఉపయోగించింది. అయితే ఆనాడు మనమంతా గుర్తించని మరోకోణం కూడా ఒకటి ఉంది. ఎమర్జెన్సీలో వ్యవస్థలన్నీ పక్కాగా నడిచాయి. గ్రామస్థాయిలో కూడా ఆఫీసులు సమయానికి నడిచాయి. ఉద్యోగులు సక్రమంగా పనిచేశారు. లంచం పుచ్చుకోవాలంటేనే వణికిపోయారు. కల్తీల బెడద తొలగింది. నిత్యావసర వస్తువుల ధరలు అదుపులో ఉన్నాయి. బ్లాక్ మార్కెటీర్ల భరతం పట్టారు. వేళకు బస్సులు, ట్రైన్‌లు నడిచాయి. ఇన్ని మంచి పనులు జరగినా ఇవన్నీ ఎప్పుడూ ప్రచారంలోకి రాలేదు. ఎందుకంటే ప్రచారకర్తలు రాజకీయ నాయకులే కనుక వీటి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఈనాడు అలాంటి పరిస్థితి ఎందకు లేదో ప్రజలు చర్చించాలి. అందుకే ఆనాటి ఎమర్జెన్సీని తలదన్నేలా నేటి పాలకులు తమ విధానాలను కొనసాగిస్తున్నారు. యాభై సంవత్సరాల క్రితం 1975లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ 21 నెలల పాటు దేశంలో అత్యయికస్థితిని విధించారు. తనను వ్యతిరేకించిన నేతలను జైళ్లల్లో తోసారు. అడగడానికి వీలు లేకుండా చేశారు. ఇదంతా కేవలం పదవిని కాపాడుకునే ప్రయత్నం తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందిర తీసుకున్న ఈ నిరంకుశ నిర్ణయం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. జయప్రకాశ్ నారాయణ్ ఉద్యమించి జనతా పార్టీకి అంకురార్పణ చేశారు.ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి మహామహులంతా ఒక్కటిగా చేరి జనతా పార్టీగా అధికారం చేపట్టారు. మంచి నిర్ణయాలు తీసుకున్నారు. కానీ అది ఎంతో కాలం నిలవలేదు. ప్రధాని పదవికి పోటీపడిన వారంతా జనతాపార్టీని విచ్ఛిన్నం చేశారు.

ఇలా జనతా సమయంలోనూ, తరవాత ఎన్టీఆర్ హయాంలోనూ ఇలాగే జరిరగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్‌ను స్థాపించి,దానిని అధికారంలోకి తీసుకుని వచ్చేందుకు ప్రయత్నించినా, అదికూడా ఎక్కువ కాలం నిలవలేదు. మనదేశంలో ప్రజాస్వామ్యం వల్ల రాజకీయ నేతలు బాగుపడ్డారే తప్ప ప్రజలు బాగుపడలేదని 78 స్వాతంత్ర్యం వల్ల తెలిసింది. కొన్ని కుటుంబాలే బాగుపడుతున్నాయి. ప్రతి ఎన్నికల్లో నూ ప్రజలు ఓడిపోతున్నారు. రాజకీయ నాయకులు గెలుస్తున్నారు. నిరంకుశం పైకి కనపించకుండా అప్రకటిత ఎమర్జెన్సీ విధానాలు కొనసాగిస్తున్నారు. ప్రధానంగా వారసత్వ రాజకీయాలదే పెత్తనంగా మారింది. మళ్లీమళ్లీ తామే గెలవాలన్న కుటిల వ్యూహంతో చేస్తున్న విన్యాసాలు, పథకాలు, ప్రయత్నాలు దేశాన్ని పురోగమించడానికి అడ్డుపడుతున్నాయి. భారతదేశం బ్రిటిష్ వలస పాలన సంకెళ్లను తెంచుకున్న తర్వాత, మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురైందన్నది ముమ్మాటికీ నిజం. అంతకు ముందు అంటే బ్రిటిషర్ల కన్నా ముందు కూడా మొఘలులు, ఖల్జీలు, నిజాంలు ఇలా ఎందరో దేశాన్ని పాలించి భారత దేశాన్ని దోచుకున్నారు. బ్రిటిషర్లు కూడా దోచుకున్నారు.

# కొనసాగుతున్న ఆపరేషన్ 'సింధు'

న్యూఢిల్లీ: ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వార్ కారణంగా అక్కడ చిక్కుకున్న భారతీయుల్ని రప్పించేందుకు కేంద్రం చేపట్టిన 'ఆపరేషన్ సింధు' కొనసాగుతోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇజ్రాయెల్, ఇరాన్‌లో చిక్కుకుపోయిన భారతీయుల్ని స్వదేశానికి తీసుకొస్తోంది. పొరుగు దేశాలకు చెందిన పౌరులకు కూడా భారత్ ఆపరేషన్ సింధు ద్వారా సాయం చేస్తోంది. ఈ ఆపరేషన్ ద్వారా ఇప్పటికే పలువురు భారతీయులు స్వదేశానికి చేరుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఇజ్రాయెల్ నుంచి 224 మంది భారతీయులతో కూడిన భారత వాయుసేనకు చెందిన విమానం ఢిల్లీకి చేరుకుంది. వారికి పాలెం విమానాశ్రయంలో అధికారులు స్వాగతం పలికారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి ఇప్పటి వరకూ 818 మందిని కేంద్రం స్వదేశానికి తరలించింది. మరోవైపు ఇరాన్ నుంచి 11వ విమానం ఇవాళ తెల్లవారుజామున ఢిల్లీలో ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. 282 మంది భారతీయులు క్షేమంగా స్వదేశానికి తిరిగొచ్చారు. 'జూన్25న తెల్లవారుజామున మాషా (ఇరాన్) నుంచి 282 మంది భారతీయులతో ప్రత్యేక విమానం ఢిల్లీకి చేరుకుంది. దీంతో ఇప్పటి వరకూ ఇరాన్ నుంచి 2,858 మందిని స్వదేశానికి తీసుకొచ్చాం' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. ఇందులో పొరుగు దేశాలైన నేపాల్, శ్రీలంకకు చెందిన వారు కూడా ఉన్నారు.






# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మంచు విష్ణు

ప్రముఖ సినీ నటుడు, నిర్మాత మంచు విష్ణు 12 జ్యోతిర్లింగాల దర్శన యాత్రను పూర్తి చేశారు. ఈ యాత్రలో భాగంగా 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని బుధవారం దర్శించుకున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు తన సోషల్ మీడియా ద్వారా పంచుకున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం కన్నప్ప. మంచు ఫ్యామిలీ ప్రెస్టీజియస్‌గా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు నటుడు మంచు విష్ణు. భక్తిరస చిత్రంగా రాబోతున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. మంచు విష్ణు గత కొంతకాలంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జ్యోతిర్లింగాలను సందర్శిస్తూ వస్తున్నారు. ఈ యాత్రలో భాగంగా ఆయన కేదార్‌నాథ్, రామేశ్వరం, సోమనాథ్ వంటి పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఇక 12 జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకోవడంతో ఆయన 12 జ్యోతిర్లింగాల యాత్ర పూర్తయింది. తాజాగా ఈ విషయాన్ని మంచు విష్ణు వెల్లడించారు. శ్రీశైలం మల్లికార్జున స్వామి ఆలయంలో దర్శనం పూర్తవడంతో, పన్నెండు జ్యోతిర్లింగాలను దర్శించుకోవాలన్న తన కోరిక నెరవేరిందని విష్ణు ఆనందం వ్యక్తం చేశారు. "నా మనసు నిండిపోయింది. నా ఆత్మ ఆశీర్వదించబడినట్లు అనిపిస్తుంది. జీవితం ప్రస్తుతం సానుకూలత, కృతజ్ఞత మరియు శాంతితో నిండి ఉంది" అని ఆయన ట్వీట్ చేశారు. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'కన్నప్ప' చిత్రం తన హృదయానికి చాలా దగ్గరైనదని, ఈ సినిమా కథ తాను ప్రస్తుతం అనుభవిస్తున్న స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు. హర్ హర్ మహాదేవ్! అంటూ ఆయన తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు.

# సుమంత్ సినిమాను మెచ్చుకున్న మహేశ్



మహేష్ బాబు ఎంత పెద్ద స్టార్ హీరోనో అంతే మంచి మనిషి.. సాయంలోనే కాదు తన సినిమాలతో పాటు పక్కవారి సినిమాలను కూడా ఎంతో సపోర్ట్ చేస్తూ ఉంటారు. చిన్న సినిమా పెద్ద సినిమా అని తేడా లేకుండా తన సపోర్ట్ అందిస్తూ ఉంటారు. ఇప్పటికే మహేష్ బాబు ఎన్నో సినిమాల టైటిల్స్, టీజర్లు, సాంగ్స్ ను రిలీజ్ చేశారు. అలాగే తాను చూసిన సినిమా ఏదైనా మంచిగా అనిపిస్తే వెంటనే సోషల్ మీడియా వేదికగా ఆ సినిమా టీమ్ కు అభినందనలు తెలుపుతారు మహేష్. ఈ క్రమంలోనే ఇప్పుడు ఆయన ఓ ఎమోషనల్ డ్రామా పై ప్రశంసలు కురిపించారు. ఇటీవలే కుబేర సినిమా పై ప్రశంసలు కురిపించిన మహేష్ తాజాగా మరో సినిమాను అభినందిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఆ సినిమా ఏ దంటే.. ఇటీవల విడుదలై మంచి రెస్పాన్స్ సొంతం చేసుకున్న సినిమాల్లో అనగనగ సినిమా ఒకటి. సుమంత్, కాజల్ చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కింది. ఈ సినిమాలో సుమంత్ తన నటనతో ఆకట్టుకున్నాడు. ఈ సినిమా డైరెక్ట్ గా ఓటీటీలో విడుదలైంది. తండ్రి కొడుకు మధ్య ఉండే ఎమోషనల్ బాండ్ ను చక్కగా చూపించారు. ఈ సినిమా చూసిన ప్రేక్షకులు తమ అభిప్రాయాన్ని ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా తెలిపారు. తాజాగా మహేష్ బాబు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపించాడు.



# టాలీవుడ్‌లో కనిపించని బేబమ్మ

ఉప్పెన సినిమాతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. మొదటి సినిమాతోనే ఇండస్ట్రీలో సంచలనం సృష్టించింది ఈ వయ్యారి. బ్యాక్ టూ బ్యాక్ హిట్ సినిమాలతో ఆకట్టుకుంది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు సినిమాలతో హ్యాట్రిక్ హిట్స్ ఖాతాలో వేసుకుంది ఈ వయ్యారి. తక్కువ సమయంలోనే స్టార్ స్టేటస్ సంపాదించుకుంది. అయితే వరుసగా మూడు హిట్స్ ఖాతాలో వేసుకున్న ఈ వయ్యారి.. ఆ తర్వాత ఆమె కెరీర్ ఊహించని విధంగా మారిపోయింది. వరుసగా హ్యాట్రిక్స్ హిట్స్ అందుకున్న మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, మనమే వంటి సినిమాలు వరుస ప్లాపులు పడ్డాయి. దీంతో తెలుగులో అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుతం జస్ట్ ఫర్ ఛేంజ్ చిత్రంతో మలయాళంలోకి అడుగుపెట్టింది. ఈ సినిమాతో అక్కడ బేబమ్మకు మంచి క్రేజ్ వచ్చేసింది. ఇక ఇప్పుడు తమిళంలోనూ అవకాశాలు అందుకుంటుంది. కార్తీ సరసన వా వాతియార్ సినిమాలో నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ విడుదల కావాల్సి ఉండగా అనుహ్యంగా వాయిదా పడింది. అలాగే తమిళంలో లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ చిత్రంలో నటిస్తుంది. ఈ మూవీ సెప్టెంబర్ 18న అడియన్స్ ముందుకు రానుంది. వీటితోపాటు జీని అనే తమిళంలో చిత్రంలో నటిస్తుంది. ఇవే కాకుండా బేబమ్మకు తమిళంతోపాటు మలయాళంలోనూ మరిన్ని ఆఫర్స్ వస్తున్నట్లు తెలుస్తోంది. తాజాగా మరో క్రేజ్ ఛాన్స్ కొట్టేసింది. పృథ్వీరాజ్ సుకుమార్ రూపొందిస్తున్న ఖలీఫా చిత్రంలో ఈ అమ్మడు కనిపించే ఛాన్స్ ఉన్నట్లు టాక్. 2022లోనే ఈ మూవీ ప్రకటన వచ్చినప్పటికీ ..

పృథ్వీరాజ్ వరుస సినిమాలతో బిజీగా ఉండడంతో సినిమా

# ఆ స్టార్ హీరోయిన్ బాత్రూమ్‌లో నా ఫొటో ఉండేది : సల్మాన్‌ఖాన్



బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. రీసెంట్ డేస్ లో సల్మాన్ ఖాన్ నటించిన సినిమాలు వందకోట్ల మార్క్ ను దాటేశాయి. కాగా హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసి మెప్పిస్తున్నారు. ఇటీవలే మురగదాస్ తో కలిసి సికిందర్ అనే సినిమా చేశాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఊహించని విధంగా డిజాస్టర్ అయ్యింది. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్ గా నటించింది. అలాగే కాజల్ అగర్వాల్ కీలక పాత్రలో నటించింది. ఇప్పుడు సల్మాన్ తన సినిమా పనుల్లో బిజీగా ఉన్నాడు. 50 వయసు దాటినా కూడా సల్మాన్ ఖాన్ పెళ్లి చేసుకోకుండా బ్యాచిలర్ గా ఉన్నాడు. అంతే కాదు ఈమధ్య సల్మాన్ ఖాన్ ను చంపేస్తామని ఓ గ్యాంగ్ బెదిరిస్తున్న విషయం తెలిసిందే.. ఇదిలా ఉంటే తాజాగా సల్మాన్ ఖాన్ కపిల్ శర్మ షోకు గెస్ట్ గా హాజరయ్యాడు. ఈ షోలో ఆయన ఆసక్తికర కామెంట్స్ చేశాడు. ఈ షోలో సల్మాన్ ఖాన్ ఫోటోలను ఫ్లెక్సీల్లో, రోడ్డుపక్కన, సెలూన్ షాప్స్ లో ఎలా వాడుకుంటారో ఫోటోలు వేసి చూపించారు. ఈ ఫోటోలకు స్లామం పడిపడి నవ్వుకున్నాడు. అలాగే ఆయన మాట్లాడుతూ హీరోయిన్ కరీనా కపూర్ బాత్రూమ్‌లో కూడా నా పోస్టర్ ఉందని విన్నాను. నేను ఒకసారి వల్ల ఇంటికి కూడా వెళ్లి చూశా.. అప్పుడు ఆమె వయసు 8 ఏళ్ళు ఉంటాయి. ఆతర్వాత ఆమెకు 15 ఏళ్ళు వచ్చాకా నా పోస్టర్ తీసేసి రాహుల్ రాయ్ పోస్టర్ పెట్టుకుంది అని చెప్పుకొచ్చాడు.





# పాండ్యతో డేటింగ్‌పై స్పందించిన నటి ఇషా

టీమిండియా ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యతో బాలీవుడ్ నటి ఇషా గుప్తా డేటింగ్‌లో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలపై ఎట్టకేలకు స్పందించింది నటి ఇషా గుప్తా. తాజాగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఇషా గుప్తా మాట్లాడుతూ.. అవును, మేమిద్దరం కొంతకాలం మాట్లాడుకున్నాం. కానీ మేము డేటింగ్ చేశామని నేను అనుకోవడం లేదు. కొన్ని నెలల పాటు మా మధ్య సంభాషణలు జరిగాయి. బహుశా ఇది జరగవచ్చేమో, లేదా జరగకపోవచ్చేమో అన్న దశలో ఉండేవాళ్లం. మేం డేటింగ్ దశకు చేరుకోకముందే అది ముగిసిపోయింది. కాబట్టి దాన్ని డేటింగ్ అని చెప్పలేం అని వివరించారు. తమ మధ్య ఎలాంటి గొడవలు లేవని, మనస్పర్థలు కూడా రాలేదని.. అయితే మేము కలవడం అనేది రాసిపెట్టిలేదని తెలిపారు. మేమిద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులమని, అందుకే విషయాలు ముందుకు సాగలేదని ఇషా చెప్పుకొచ్చారు.



భారీ సినిమా నుంచి

# శ్రీలీల అవుట్

ప్రస్తుతం టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా దూసుకుపోతుంది అందాల భామ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసి మెప్పిస్తుంది. పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా టాలీవుడ్ కు పరిచయమైంది శ్రీలీల. తొలి సినిమానే దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వ పర్యవేక్షణలో చేసింది ఈ చిన్నది. ఆతర్వాత మాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన ధమాకా సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. కానీ ఆ తర్వాత శ్రీలీల చేసిన సినిమాలేవీ బాక్సాఫిస్ దగ్గర విజయాన్ని సాధించలేకపోయాయి. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ లు అందుకున్నప్పటికీ ఈ అమ్మడి అనుకున్నంత సక్సెస్ మాత్రం రాలేదు. భగవంత్ కేసరి సినిమా హిట్ అయినప్పటికీ ఆ హిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబు గుంటూరు కారం సినిమాలో నటించినా కూడా ఆ సినిమా కూడా నిరాశపరిచింది. చివరగా నితిన్ తో రాబిన్ హుడ్ సినిమా చేసింది. కానీ ఈ సినిమా కూడా నిరాశపరిచింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer’s, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,